తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల వనపర్తి | నారాయణపేట నాగర్ కర్నూల్

మంగళవారం

16 సెప్టెంబర్ 2025

పేజీలు : 12

Follow :


# డెంగ్యూ ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## కలెక్టర్ హైమావతి




**సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి)**

గడిచిన రెండు, మూడు రోజుల నుండి జిల్లాలో అధికంగా వర్షాలు కురిసినందున డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలు పగడ్బందీగా నిర్వహించేలా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కె హైమావతి మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గడిచిన రెండు మూడు రోజులు జిల్లాలో కురిచిన అధికంగా వర్షాల కారణంగా నేల చిత్తడిగా మారి, నీరు నిలవఉండడం ద్వారా దోమలు వృద్ధి చెంది డెంగ్యూ మలేరియా వ్యాధులు వ్యాపింపచేసే అవకాశం ఉన్నందున జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పారిశుధ్ధ్య కార్యక్రమాలు పగడ్వాందిగా నిర్వహించేలా మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. అదేవిధంగా జిల్లాలో గల అన్ని మున్సిపాలిటీలలో మున్సిపల్ కమిషనర్లు పారిశుధ్ధ్య కార్యక్రమాలను పగడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు స్వస్త్ నారి స్వశక్తి అభియాన్ కార్యక్రమాన్ని సంక్షేమ శాఖ, డిఆర్డిఓ,విద్య తదితర శాఖల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో నిర్వహించి అన్ని వయసుల బాలికలు, మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి సాధారణ వైద్య సేవలతో పాటు ప్రత్యేక వ్యాధి నిపుణులచే వైద్య సేవలు అందించేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధన్ రాజ్ ను ఆదేశించారు. కలెక్టరేట్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వివిధ గదులలో ఆర్టిఐ పెండింగ్ కేసులపై హియరింగ్ నిర్వహిస్తారని సంబంధిత సమాచారంతో పిఐఓ లు ఈ సమావేశానికి హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఫోటో ఎక్స్ పో పోస్టర్లను ఆవిష్కరించిన మంత్రి వాకిటి శ్రీహరి

**మక్తల్, సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** హైదరాబాద్ నగరంలోని నార్సింగిలో ఈనెల 19, 20, 21 తేదీలలో నిర్వహించనున్న ఫోటో ఎక్స్ పో వాల్ పోస్టర్లను రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి తన నివాసంలో ఆవిష్కరించారు. ఫోటోగ్రాఫర్లకు ఎంతగానో ఉపయోగపడే ఎక్స్ పోలో రాష్ట్ర వ్యాప్తంగా ఫోటోగ్రాఫర్లు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాలరాజ్, గౌరవ అధ్యక్షులు పాపిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి రాజు, కార్యదర్శులు, గోవిందు, నరసింహ, సతీష్,మహమ్మద్ అస్నుద్దిన్, శంకర్, తిరుపతి, బి.అంబదాస్, తిరుపతి వెంకటేష్, తిరుమలేష్, మహబూబ్, అశోక్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



# సిఎంకు కృతజ్ఞతలు.. ఎమ్మెల్యేకు సన్మానం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్15 (జనం సాక్షి):** నారాయణపేట బి కొడంగల్ ఎత్తి పోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు నష్ట పరిహారం 14 లక్షల నుంచి 20 లక్షలకు పెంచడం వల్ల హర్షం వ్యక్తం చేస్తూ బికేఎస్ నాయకులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపి నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డిని సోమవారం ఘనంగా సన్మానించారు. నారాయణ పేట-కొడంగల్. భూ నిర్వాసితులకు ఒక్క ఎకరానికి ప్రభుత్వం 14 లక్షలు ఉన్న చాలామంది రైతులు అభ్యంతరం చెప్పడంతో ఒక్క ఎకరానికి 20 లక్షలు ఇవ్వడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ తప్పకుండా పెంచి ఇవ్వాలని మంత్రి శ్రీహరి ఎమ్మెల్యే పరిణికమ్మ శివకుమార్ రెడ్డి ఒప్పించడం వల్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘం రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబ. జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి జిల్లాఉపా ధ్యక్షులు రంగారెడ్డి పటేల్, నగర అధ్యక్షులు ఆకుల వెంకటప్ప. ఉపాధ్యక్షులు తంగు విశ్వనాథ్ రెడ్డి. సింగారం నరసింహులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సదాశివరెడ్డి గందే చంద్ర కాంత్. మనోహర్ గౌడ్ పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాల వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

## ఐటిడిఏ కార్యాలయం ముట్టడి

**అచ్చంపేట సెప్టెంబర్ 15 జనం సాక్షి:**



ఆశ్రమపాఠశాలలో హాస్టల్స్ లలో పనిచేస్తున్న డైలీవర్కర్లకు టైం స్కేల్ ఇవ్వాలని, జీవో నెంబర్ 64 ను రద్దు చేయాలని, ఆశ్రమపాఠశాల హాస్టల్ లో పనిచేస్తున్న వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం. శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. గత 30 సంవత్సరాల నుంచి ఆశ్రమ పాఠశాలలో హాస్టల్స్ లలో పనిచేస్తున్న డైలీ వైజ్ వర్కర్స్ సమస్యలు పరిష్కారం చేయాలని గత నాలుగు రోజులుగా నిరవధిక సమ్మె ఎక్కడికక్కడ హాస్టల్ ముందు చేస్తుంటే పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోమవారం నాడు ఐటిడిఏ కార్యాలయం ముట్టడి చేశారు. మన్ననూర్ అంబేద్కర్ చౌరస్తా నుండి కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి కార్యాలయంకు చేరుకొని అక్కడే బైఠాయించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం శంకర్ నాయక్ మాట్లాడుతూ.. ఆశ్రమ పాఠశాలలో హాస్టల్స్ లలో 35 సంవత్సరాల నుంచి డైలీ వైస్ వర్కర్స్ పనిచేస్తున్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకుండా నిర్లక్ష్యం చేస్తూ వస్తున్న జీతాన్ని తగ్గిస్తూ జీవో నెంబర్ 64 తీసుకురావడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తూ వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. 2008 2010 రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు ఐదు సంవత్సరాలు వర్కర్ గా పనిచేస్తే వాళ్లను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని పిల్లల సంఖ్యను బట్టి కొత్త ఉద్యోగాలు భర్తీ చేయాలని చెప్పి ప్రతిపాదన పెట్టారని వాటిని వెనక్కి నెట్టి 2016లో కోర్టు తీర్పును కూడా అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ ఉన్న ఉద్యోగాలను తొలగిస్తూ ఉద్యోగులకు క్షేత్రస్థాయిలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు పిలిచి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి జీవో నెంబర్ 64 రద్దుచేసి ప్రమాద బీమా సౌకర్యము ఈఎస్ఐ పిఎఫ్ అనేక అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. డైలీ వైస్ వర్కర్లకు టైం స్కేల్ జీతభత్యాలు ఇవ్వాలి ఈ కార్యక్రమంలో డైలీ వైస్ వర్కర్స్ యూనియన్ జేఏసీ నాయకులు పర్వతాలు రాష్ట్ర నాయకులు సురేందర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మల్లేష్ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వెంకటయ్య పద్మ బాలమణి నీలమ్మ, అంజమ్మ, మనీ తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు బోనులోకి చిరుత



**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 15(జనం సాక్షి):** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న చిరుత పులి ఎట్టకేలకు బోనులో చిక్కింది. జిల్లా కేంద్ర సమీపంలోని తిరుమల దేవుని గుట్ట, వీరన్న పేట ప్రాంతంలో రెండున్నర నెలలుగా సంచరిస్తు ప్రజలను భయ భ్రాంతులకు గురిచేసింది. రెండు ,మూడు రోజులకు ఒకసారి బయటకు వచ్చి బండ రాళ్ల నిలబడి సేద తీరుతు ఉండటంతో అది చూసి నివాస ప్రాంతాల ప్రజలు భయం దోళనకు గురి అయ్యేవారు.కొన్ని సందర్భంలో ఇండ్ల సమీపం లోకి రావడంతో ప్రజలు అందోళనకు గురయిన ఘటనలు ఉన్నాయి. పులి వచ్చినప్పుడే అక్కడి వచ్చి పరిశీలించి చర్యలు చేపడతామని దాట వేసేవారు. డ్రోన్‌తో నిఘా పెట్టిన ఫలియం లేకుండా పోయింది. ఎట్టకేలకి అటవి శాఖ అధికారులు ఎర్పాటు చేసిన బోనులోనే చిరుత చిక్కుకుంది.దింతో జిల్లా కేంద్ర ప్రజలు ఊపిరి పిల్చుకున్నారు.



## ప్రజలకు త్వరితగతిన న్యాయం, పారదర్శకతతో మా ధ్యేయం..

**- ప్రజావాణిలో 15 వినతిపత్రాలు స్వీకరించిన మహబూబ్ నగర్ ఎస్పీ**

**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 15 (జనం సాక్షి):** మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి. జానకి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రతి ఫిర్యాదు శ్రద్ధగా పరిశీలించిన ఎస్పీ , సంబంధిత అధికారులతో నేరుగా మాట్లాడి తక్షణ చర్యలు చేపట్టేలా సూచనలు చేశారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా వచ్చిన ప్రతి సమస్యపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని, ప్రజలకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు చేప డతామని పేర్కొన్నారు. ప్రజలకు న్యాయం చేసేందుకు కట్టుబడి ఉంటామని, పూర్తి పారదర్శకతతో పనిచేయడమే ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చడంలో పోలీసు విభాగం ఎల్లప్పుడూ ముందుంటుందని ఫిర్యాదుదారులకు ఎస్పీ భరోసా ఇచ్చారు.

## బిజెపి సీనియర్ నాయకుడు నాగప్ప మృతి

**నారాయణపేట జిల్లా సెప్టెంబర్ 15( జనం సాక్షి):** నారాయణపేట పట్టణ బిజెపి సీనియర్ నాయకుడు మాజీ కౌన్సిలర్ పవాడి నాగప్ప ఆదివారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు.సోమవారం ఆయన అంత్యక్రియలు జరిగాయి. నాగప్ప మున్సిపాలిటీ కౌన్సిలర్‌గా మూడు సార్లు ఎన్నిక అయి పట్టణ అభివృద్ధిలో తన వంతు భూమిక పోషించారు. ఆయన



మృతి పట్ల పార్టీలకు అతీతంగా నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.అంత్యక్రియల్లో బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ రాష్ట్ర నాయకులు కే. రతంగ్ పాండు రెడ్డి,జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు పి.శ్రీనివాసులు,అధ్యక్షుడు కే.సత్య యాదవ్,మాజీ కౌన్సిలర్ లు,పట్టణ,మండల నాయకులు పాల్గొని సంతాపం ప్రకటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.


## 17న పేట మండల స్థాయి క్రీడా కారుల ఎంపికలు

**నారాయణపేట జిల్లా సెప్టెంబర్ 15(జనం సాక్షి) :** నారాయణపేట మండల స్థాయి క్రీడా కారుల ఎంపిక ఈ నెల 17 న నారాయణపేట మండలం జాజాపూర్ జెడ్పీ ఎచ్ఎస్ గ్రౌండ్‌లో నర్వహిస్తున్నట్లు పిడి,ఎస్‌జిఎఫ్ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ గౌడుగు నర్సింహులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్‌జిఎఫ్ అండర్ 14, 17 ఏళ్ల బాల బాలికలకు మండల స్థాయి కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ ఎంపికలు 17వ రోజు బాలురకు 18వ రోజు బాలికలకు కు ఉంటాయనీ తెలిపారు. ప్రతి పాఠశాల నుండి ప్రతి క్రీడకు నలుగురు క్రీడాకారులను ఉదయం 9 గంటల వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ స్కూల్ గ్రౌండ్‌లో నమోదు చేయాలనీ పిడి నర్సిములు తేలిపారు.

## రైతులకు కాంగ్రెస్ అండగా ఉంటుంది

**- దీక్షలు విరమింప చేసిన శివకుమార్ రెడ్డి**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి బ్యూరో (జనం సాక్షి):** కొడంగల్– నారాయణపేట ఎత్తి పోతల పతకంలో భాగంగ భూములు కోల్పోతున్న రైతులకు కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం అండగా ఉంటుందని నారాయణపేట జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షు డు కె.శివకుమార్ రెడ్డి అన్నారు. సోమవారం దామరగిద్ద మండలం కానుకుర్తిలో భూములు కోల్పోతున్న భూ నిర్వాసి తుల రిలే నిరాహార దీక్షలు 40వ రోజు విరమింప చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు రైతుల కోరిక మేరకు ముఖ్యమంత్రి స్పందించి ఎకరాకు 14 లక్షల నుంచి 20 లక్షలకు పరిహారం పెంచారని తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం రైతులు ప్రజలు ఎత్తి పోతల పథకం పూర్తి కి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు,అఖిల పక్షం నాయకులు పాల్గొన్నారు.



## గిరిజన హాస్టల్ వర్కర్స్‌కు కనీస వేతనాలు ఇవ్వాలని కలెక్టరేట్ ముందు ధర్నా

**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 15(జనం సాక్షి):** తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలల హాస్టల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గత నాలుగు రోజులుగా జరుగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మోకాళ్ళ మీద నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్ వర్కర్స్‌గా పని చేస్తున్న డైలీజవేజెస్ వర్కర్స్‌ను పర్మినెంట్ చేయా లని, టైం స్కేల్ అమర పరచాలని, జీవో 64 అమలు నిలిపివేసి ,పాత పద్ధతిలోనే జిల్లా కలెక్టర్ గజిట ప్రకారంగా వేతనాలు చెల్లించాలని. ఐదు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గత నాలుగు రోజులుగా గిరిజన హాస్టల్ వర్కర్స్ నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం నిమ్మకు ని రెత్తినట్లు వ్యవహరిస్తుందని, తక్షణమే స్పందిం చి వేతనాలు పాత పద్ధతిలోనే ఇవ్వాలని టైమ్ స్కేల్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనం తరం జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయిని కలిసి వినతి పత్రం అందజేశారు. సిఐటియు రాష్ట్ర నాయకులు కిలే గోపాల్ గిరిజన ఆశ్రమ హాస్టల్




ఎన్టీఆర్ డిగ్రీ కాలేజ్ ముందు జరిగిన నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ వర్కర్స్‌కు కనీస వేతనాలు అమలు చేయకుండా జీతాలు తగ్గించి, 64 జీవో ప్రకారంగా ఇస్తామని చెప్పడం దుర్మార్గమని, తక్షణమే జీతాలు పాత పద్ధతిలోనే ఇవ్వాలని వారాంతపు సెలవులు ,జాతీయ సెలవులు పీఎఫ్ ఈఎస్ఐ గ్రాటిటీ పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ధర్నా నిరసన కార్యక్రమాల్లో యూనియన్ జిల్లా నాయ కులు సురేష్, గణేష్, బిచ్చ, జగదీష్ అనసూయ, జ్యోతి రుక్మిణి, స్వరూప, అనిత, భీమమ్మ, శ్రీలత, ఎల్లప్ప, అంజమ్మ ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని మంత్రికి వినతి

**- డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్**



**మఖ్తల్, సెప్టెంబర్ 15 (జనంసాక్షి)**
విద్యారంగ సమస్యలను పరిష్కరించండని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నారాయణపేట జిల్లా కమిటీ ఆధ్వర్యం లో మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని మంత్రి నివాసంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మక్తల్ మండలంలోని మంతన్ గోడ్ పాఠశాలలో ఇప్పటికీ ఫిజికల్ డైరెక్టర్ పోస్టు శాంక్షన్ లో లేదు. ఈ పాఠశాలకు స్థానిక గ్రామం నుంచే కాకుండా కాట్రేవుపల్లి, గోలపల్లి, టేకులపల్లి, వంటి గ్రామాల నుంచి విద్యార్థులు వస్తారు. దాదాపు 200 మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలలో ఇప్పటికీ ఫిజికల్ డైరెక్టర్ పోస్టు లేనందువల్ల దీని ప్రభావం విద్యార్థుల దినచర్య మీద, పాఠశాల సమయపాలన మీద, విద్యార్థుల క్రమశిక్షణ మీద పడుతుందన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా అకాడమిక్ ఇన్స్ట్రక్టర్లను వెంటనే కేటాయించాలని అన్నారు. మక్తల్ మండలం లో 78, మాగనూరులో 24, కృష్ణా మండలంలో 16 ఖాళీలు ఉన్నందున వీటిని వెంటనే భర్తీ చేయించేందుకు చొరవ చూపాలని అన్నారు. నూతనంగా ప్రారంభమైన బిసి కాలనీ పాఠశాల విద్యార్థుల సంఖ్య రిత్య ఐదవ తరగతి వరకు అప్గ్రేడ్ చేయించాలని కోరారు. అనంతరం మంత్రి సానుకూలంగా స్పందించి వీటి పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వాళ్లలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యచంద్ర, జిల్లా అధ్యక్షురాలు హైమావతి, కార్యదర్శి వై చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిలర్ పరంధాములు పాల్గొన్నారు.

## కళాజాత ద్వారా ఎయిడ్స్ నివారణ, నియంత్రణపై అవగాహన



**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 15 (జనం సాక్షి):** జిల్లాలో ఎయిడ్స్ వ్యాధి నివా రణ, నియం త్రణపై కళా జాత ప్రదర్శనల ద్వారా హై రిస్క్ గ్రామాలలో ఈ నెల 15 నుండి 22 వరకు క్యాంపెయిన్ ద్వారా అవ గాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఎయిడ్స్ వ్యాధి నివారణ పై అవగాహన కలిగించేందుకు కళాజాత వాహనం ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కళాజాత బృందం ప్రతి రోజు ఉదయం, మధ్యాహ్నం రెండు గ్రామాల్లో కళా జాత బృందం ప్రదర్శనలు చొప్పున 15 గ్రామాల్లో ప్రదర్శనలు నిర్వహించి ఎయిడ్స్ వ్యాధి ఎలా వ్యాపిస్తుంది, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎయిడ్స్ వ్యాధి గ్ర స్తులపై వివక్ష,ఎయిడ్స్ నియంత్రణ చట్టంపై, 1097 హెచ్.ఐ.వి ఎయిడ్స్ టోల్ ఫ్రీ నంబర్ పై అవగాహన కలిగించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా శశి కాంత్, ప్రోగ్రామ్ ఆఫీసర్ నాయక్, డి.పి. ఆర్.ఓ. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**నర్వ సెప్టెంబర్ 15 (జనంసాక్షి):**
ప్రధాని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని బిజెపి నాయకులు కోరారు. సోమవారం నర్వ మండల కేంద్రంలో బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు డాక్టర్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి ఆదేశానుసారం ఏర్పాటు చేసిన సేవాపక్షం 2025 కార్యక్రమంలో భాగంగా భారత మాత ముద్దుబిడ్డ ప్రధాని నరేంద్ర మోదీ 17వ తేదీన పుట్టిన రోజును పురస్కరిం చుకొని సేవాపక్షం 2025 నర్వ మండల కన్వీనర్ పసుల నీరజ్ కో కన్వీనర్లు రాయికోడ్ శ్రీనివాస్ రెడ్డి ఎల్లంపల్లి సంజీవ్ సమక్షంలో ముఖ్య అతిథులు నారాయణపేట జిల్లా నాయకులు కుర్వ సత్యం,ప్యాట లలితమ్మ అధ్యక్షతన సేవా పక్షం 2025 నర్వ



మండల బూత్ అధ్యక్షుల కార్యశాల నిర్వహిం చారు. మండల ప్రధాన కార్యదర్శి విజయ్ రామ్ సేవా పక్షం మండల కన్వీనర్ పసుల నీరజ్ కో కన్వీనర్లు రాయికోడ్ శ్రీనివాస్ రెడ్డి ఎల్లంపల్లి సంజీవ్ మాజీ సర్పంచ్ డాక్టర్ వేంకటేశ్వర రావు సీనియర్ నాయకులు ఆర్మీ హన్మంతు మండల నాయకులు బీసం రామకృష్ణ మండలంలోని అన్ని గ్రామాల బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలు పరిష్కరించాలి : డివైఎఫ్ఐ

**సదాశివపేట సెప్టెంబర్ 15(జనం సాక్షి) :** పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో ఎదురవుతున్న తీవ్రమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆసుపత్రిని సందర్శించి అక్కడి పరిస్థితులను తెలుసుకొని,ఆసుపత్రి ముందు ధర్నా చేపట్టారు. అనంతరం డివైఎఫ్ఐ అనిల్ మాట్లాడుతూ రక్తపరీక్షల నిర్ధారణలో జరుగుతున్న జాప్యాన్ని తక్షణం అరికట్టిస్థానికంగా రక్తపరీక్షలు నిర్వహించేందుకు సెల్ కౌంటర్, అవసరమైన యంత్రాలను ఏర్పాటు చేయాలన్నారు. డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్, నాయకులు యూసుఫ్, కిరణ్ కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# సమాచారం అందిన పట్టించుకోని గట్టు : ఎంఈఓ







**గట్టు సెప్టెంబర్ 15 (జనం సాక్షి)**
గట్టు మండలం ఆలూరు గ్రామం నందు సాయి విద్యా నీకేతన్ ప్రైవేట్ పాఠశాల యాజమాన్య ఆధీనంలో సాక్షర భారత్ పాఠశాల కిట్ ద్వారా ఆధార్ సెంటర్ నడపడం జరుగుతుంది. కానీ ఇక్కడ ఆధార్ కొరకు కొత్తగా దించుకొనుటకు వెళ్లిన వారి నుండి రెండు, మూడు వేలు వసూలు చేస్తున్నారు. అదేవిధంగా పాఠశాలలో దింపవలసిన ఆధార్ కిట్ బయట ప్రైవేటు డబ్బా ఏర్పాటు చేసుకొని డబ్బుల దందా చేస్తున్నారు. ప్రైవేట్ పాఠశాల యజమాని మరియు ఆధార్ సెంటర్ యజమాని. ప్రైవేట్ పాఠశాల యజమాన్యాన్ని ఫోన్ చేసి సమాచారం ద్వారా అడగగా మాకు తెలియదు అన్ని సమాచారం ఇవ్వడం జరిగింది. పాఠశాల యాజమాని పర్మిషన్స్ లేకుండా మీరు మీ దగ్గర ఎలా పాఠశాల ఆధార్ కిట్టు రన్ చేస్తున్నారు అని అడగగా మేము తెలుసుకొని చెప్తామని సమాధానం ఇచ్చారు. ఈ పాఠశాలలో విద్యార్థులకు ఆధార్ లు ఎన్రోల్మెంట్ చేయకుండా మొత్తం బయట వచ్చిన వ్యక్తులకు ఆధార్ ఎన్రోల్ చేస్తున్నారు. అది ప్రైవేటు డబ్బులో ఇలా రెండు నెలల నుండి నడుపుతున్నారు. కానీవాస్తవంగా పాఠశాల సాక్షర భారత్ కిట్టు అనేది పాఠశాల ఆధ్వర్యంలో మాత్రమే వినియోగించుకోవాలి. అదే విధంగా ఇట్టి విషయంపై ఇంతకుముందు ఎంఈఓకి సమాచారం ఇచ్చారు. శుక్రవారం కూడా ఎంఈఓకి సమాచారం అందిన ఇప్పటివరకు ఈ షాపు ఇదే విధంగానే కొనసాగుతూ ఉన్నది. ఈ విషయంపై డిఓ చర్యలు తీసుకొని ఇట్టి ప్రైవేటు పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## దేవాలయాన్ని సందర్శించిన రాఘవేందర్ రెడ్డి



**వెల్దండ సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :**
వెల్దండ మండలం లోని కొట్ర గ్రామంలో లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయాన్ని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సందర్శించారు. దేవాలయ అభివృద్ధికి రూ. 2,20,000/- (రెండు లక్షల ఇరవై వేల) సహకారం ఇచ్చారు. ఆదివారం నియోజకవర్గంలో పర్యటించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కొట్ర గ్రామంలో నూతనంగా విగ్రహ ప్రతిష్టాపన పూర్తిచేసుకున్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి వారి దేవాలయాన్ని సందర్శించి 41వ రోజు పూజా కార్యక్రమంలో పాల్గొని,స్వామి వారి దర్శనం చేసుకొని,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాములు,ఆలయ కమిటీ సభ్యులు శ్యాంపూరి అల్లాజీ, లక్షమయ్య, మల్లయ్య, బాల చెంద్రయ్య,మొగులయ్య, ఆంజనేయులు,చెన్నయ్య, కాషాయ్య, జంగయ్య లతో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బొక్కల కంపెనీ నిలుపుదలకై కలెక్టరేట్‌లో ఏవోకు ఫిర్యాదు

**- మోతిలాల్ నాయక్**

**వెల్దండ సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** వెల్దండ మండలం లోని చెరుకూరు గ్రామ శివారు 302 నెంబర్లో హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి బొక్కల కంపెనీ ఏర్పాటు చేస్తున్నాడని, దీనివలన 6 గిరిజన తండాలు దుర్వాసనతో కలిసి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి దీనిని నిలుపుదల చేయాలన్నారు. లేదంటే పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరిస్తున్నాము అన్నారు. కలెక్టరేట్లో ఫిర్యాదు చేశారు.



## నియోజకవర్గంలోని రైతులకు రూ.2148 కోట్ల బ్యాంకు రుణసాయం

**- నియోజకవర్గంలో ఈ ఏడాది పెరిగిన పంటల సాగు విస్తీర్ణం**

**- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడి**



**జడ్చర్ల, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** గత ఏడాది కంటే అధికంగా నియోజకవర్గంలోని రైతులకు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 2148 కోట్ల రుణాలను బ్యాంకుల ద్వారా ఇవ్వనున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. ఈ మొత్తం రుణాలలో రూ. 1140 కోట్లను పంట రుణాలకు కేటాయించగా, మిగిలిన రూ. 1008 కోట్లను వ్యవసాయ సంబంధిత రంగాలకు ఇస్తారని వివరించారు. వర్షాలు బాగా కురిసి, రైతులు ఎక్కువ విస్తీర్ణంలో పంటలను సాగు చేసిన నేపథ్యంలో రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్ర యించకుండా బ్యాంకుల ద్వారా పంట రుణాలను సరళీకృత విధానంలో అందించాలని అధికారులను కోరామని సోమవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో అనిరుధ్ రెడ్డి తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో అంటే 2024-25 లో నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన రైతులకు రూ. 1290 కోట్లను పంట రుణాలుగా అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నా, వివిధ కారణాలతో ఈ లక్ష్యంలో రూ. 867 కోట్లను మాత్రమే రైతులకు పంపిణీ చేసారని చెప్పారు. అయితే ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో రైతులకు రుణాలను సరళీకృత విధానంలో అందించాలని, పంట రుణాలతో పాటుగా వ్యవసాయ సంబంధిత రంగాలకు, వ్యవసాయ యాంత్రీకరణకు మరింత అధికంగా రుణాలను ఇవ్వాలని కోరామని అన్నారు. గత ఏడాదిలో పంట రుణాలతో పాటుగా వ్యవసాయ అనుబంధ రంగాలకు బ్యాంకులు రూ. 1676 కోట్ల రుపాయల బడ్జెట్ ను కేటాయించగా ఈ ఏడాది దానికంటే రూ. 472 కోట్లు అధికంగా రూ. 2148 కోట్ల బడ్జెట్ ను కేటాయించారని వెల్లడించారు.

**పెరిగిన పంటల సాగు.. యూరియా వాడకం: ఎమ్మెల్యే..**

నియోజక వర్గంలో గత ఖరీఫ్ సీజన్ లో కంటే ఈ ఖరీఫ్ సీజన్లో పంటల సాగు బాగా పెరిగిందని, ముఖ్యంగా వరి, మొక్కజొన్న పంటల సాగు గణణీయంగా పెరిగిందని, గత సంవత్సరం వానాకాలంలో 24,773 ఎకరాల విస్తీర్ణంలో మొక్క జొన్న పంట సాగు చేయటం జరిగిందని, అయితే ఈ సంవత్సరం 41,160 ఎకరాలలో మొక్కజొన్న సాగు చేయటం జరిగిందని చెప్పారు. అదే విధంగా గత సంవత్సరం వరి పంట 61,708 ఎకరాల్లో సాగు చేయగా ఈ సంవత్సరం ఇప్పటివరకు 68,069 ఎకరాలలో నాట్లు వేయటం జరిగిందన్నారు. మొక్కజొన్న, వరి పంటల్లో యూరియా వాడకం అదికంగా ఉండటంతో నియోజకవర్గంలో యూరియాకు డిమాండ్ పెరిగిందని, పెరిగిన డిమాండ్ కు అనుగుణంగా యూరియాను సరఫరా చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గత ఏడాది ఖరీఫ్ సీజన్ మొత్తానికి 9 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరిపోయిందని, అయితే ప్రస్తుతం 14 వ తేదీ నాటికే 9,134 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందించగలిగామని వివరించారు. నియోజకవర్గ రైతులకు అవసరమైన యూరియాను పూర్తి స్థాయిలో కేటాయించేలా అధికారులతో సమన్వయం చేసుకొని, జిల్లాకు యూరియా రేక్ వచ్చినప్పుడల్లా జడ్చర్లకు ఎక్కువ యూరియాను తీసుకురావడానికి కృషి చేస్తున్నానని తెలిపారు.



## పెన్షన్‌దారుల హామీని నిలబెట్టుకోవాలి

**- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు - కొప్పు గెల్వయ్య**

**వెల్దండ సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** పెన్షన్‌దారుల హామీని నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు - కొప్పు గెల్వయ్య డిమాండ్ చేశారు. తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి గారు వృద్ధుల, వికలాంగుల, వంటరి మహిళల, బీడీ, గీత,2000/ వస్తున్నా వారికీ 4000/ రూపాయలు, 4000/ వస్తున్నా వారికీ 6000/ పిన్షన్ పెంచుతామని, నూతన పిన్షన్లు ఇస్తామని నేటికీ రెండు సంవత్సరాలు గడుస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం చాలా సిగ్గుచేటు అని అన్నారు. తహశీల్దార్ కార్యాల యాల ముట్టడి కార్యక్రమంలో భాగంగా ధర్నా చేసి అనంతరం తహశీల్దార్ కార్తీక్ కుమార్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం కొప్పు గెలువయ్య, దూల పెద్దయ్య మాదిగ, మంగళగిరి శ్రీను, రమేష్ మాదిగ, వృద్దులు బీరమ్మ, రాములమ్మ, వెంకటమ్మ, లక్ష్మమ్మ, చంద్రమ్మ, వికలాంగులు, యాదయ్య, చందు, వెంకటయ్య, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**వెల్దండ సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం వెల్దండ గ్రామ పంచాయతీకి చెందిన జంగిలి సునీత కు మంజూరైన రూ. 17000 వేల రూపాయల చెక్కు ను రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో చెక్కును జంగిలి ఆనంద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.సీఎం సహాయ నిధి పథకాన్ని పేదలందరూ వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు శేఖర్, నాగులు నాయక్,మాజీ ఎంపిటిసి జ్యోతి నిరంజన్, మాజీ ఉపసర్పంచ్లు జంగిలి నిరంజన్, నరసింహ,బీఆర్ఎస్ నాయకులు కానుగుల జోగయ్య, మధుసూదన్ రెడ్డి, ఈదులపల్లి శ్రీనివాస్, జోగు రవి, ఎంఎస్ గౌడ్ , భీమయ్య గౌడ్, రమేష్ , రాజు, వెంకట్ ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్ట్రైబ్ పత్రికపై ఎస్పీకి బీఆర్ఎస్ ఫిర్యాదు

**వనపర్తి,సెప్టెంబర్15(జనంసాక్షి):** మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిపై తప్పుడు వార్తలు ప్రచురించిన తెలంగాణ స్ట్రైబ్ పత్రికపై బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం జిల్లా పోలీస్ ఎస్పీ రావుల గిరిధర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు మాధవ రావు సునీల్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు బాగున్నాయి అంటూ మాజీ మంత్రి తమ ప్రతినిధితో చెప్పారని సోషల్ మీడియా వేదిక గా న్యూస్ సర్క్యులేషన్ చేసిన వారి మీద చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశామని అన్నారు. బీఆర్ఎస్వీ ప్రెసిడెంట్ హేమంత్ ముది రాజ్, యువజన అధ్యక్షులు సూర్యావంశం గిరి, మైనారిటీ అధ్యక్షులు జోహెబ్ హుస్సేన్, మండల యువజన అధ్యక్షులు చిట్యాల రాము, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నట్లు సునీల్ వాల్మీకి వెల్లడించారు.





## కంటి ఆపరేషన్ చేసుకున్న వారికి అద్దాలు, మందుల అందజేత

**మక్తల్, సెప్టెంబర్ 15 (జనంసాక్షి)**
మక్తల్ లయన్స్ క్లబ్ భీమా ఆధ్వర్యంలో ఉచితంగా కంటి ఆపరేషన్ చేసుకున్న వారికి కంటి అద్దాలు ,మందులు సోమవారం అందిం చామని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సత్యాంజనేయులు తెలిపారు. ప్రతినెలా క్రమం తప్పకుండా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించి అద్దాలు మందులు సైతం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ అంజన్ ప్రసాద్, కోశాధికారి ఆడేం సత్యనారాయణ, వైద్య సిబంది జ్యోతి, ఖాజా పాల్గొన్నారు.

## గట్టు ప్రాథమిక పాఠశాలలో అరకొర గదులతో విద్యార్థులు

**- బిఎస్పీ గద్వాల నియోజకవర్గ అధ్యక్షులు బండారి ఎస్ రాజ్**

**గట్టు, సెప్టెంబర్ 15 (జనం సాక్షి)**
గట్టు మండల కేంద్రంలో బీసీ కాలనీలోని ప్రాథమిక పాఠశాల ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అరకొర గదులతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు వెంటనే నూతన బిల్డింగ్ నిర్మాణం చేపట్టాలని అడిషన్ కలెక్టర్‌కి వినతి పత్రం ఇచ్చిన బిఎస్పీ నాయకులు, మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో దాదాపు 60 నుండి 70 మంది దాక విద్యార్థుల ఈ పాఠశాలకు రావడం జరుగుతుంది. ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు ఒకటే గదిలో విద్యార్థులకు, ఉపా ధ్యాయలు పాఠాలు బోదించడం వల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. గత అయిదు 5 సంవత్సరల నుండి ఒకే గదిలో పిల్లలకు పాఠాలు చెప్పడం జరుగుతుందని విద్యార్థుల తల్లి దండ్రులు చెప్పు తున్నారు, విద్యార్థుల భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకొని వెంటనే నూతన పాఠశాల బిల్డింగ్ ని నిర్మించాలని బహుజన సమాజ్ పార్టీ నాయకులు అడిషనల్ కలెక్టర్‌కి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు చింత రేవుల సురేష్, అంజి పాల్గొన్నారు.







## సిద్దార్థ నగర్ స్మశానన వాటిక దారిని మూసినా వారిపై చర్యలు తీసుకోవాలి

**- ప్రజావాణిలో వినతి**

**సంగారెడ్డి టౌన్ సెప్టెంబర్ 15 (జనం సాక్షి)**
సంగారెడ్డి మున్సిపాలిటీలో ని 29 వార్డు సిద్దార్థ నగర్‌లో ఉన్న స్మశాన వాటిక కు ప్రధాన రహదారి నుండి వచ్చే దారి గేట్‌ను మూసి రహదారి మూసినా ప్రైవేట్ రియల్ ఎస్టేట్ వ్యాపారిపై చర్యలు తీసుకోని సోమవారం సిద్దార్థ నగర్ కాలనీవాసులు అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ప్రధాన రహదారి నుండి స్మశాన వాటికకు వెళ్లే దారిని గేటును తెరువాలని సిద్దార్థ నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్‌కి వినతి పత్రం అందజేశారు. సిద్దార్థ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జి మల్లయ్య ఉపా అధ్యక్షులు రాములు గౌడ్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, భీమ్ రెడ్డి నర్సిములు కృష్ణ,ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారం కోసం చర్చకు రండి

అంగన్వాడీ టీచర్ల సమస్యలను క్యాబినెట్‌లో చర్చిస్తానని మంత్రి హామీ

మంత్రి ఇంటి ముట్టడికి వచ్చిన అంగన్వాడీ టీచర్లను సాదరంగా ఆహ్వానించిన వాకిటి శ్రీహరి

సమస్యలపై 15 అంశాల వినతి పత్రాన్ని మంత్రికి అందజేసిన అంగన్వాడీ టీచర్లు






**మక్తల్, సెప్టెంబర్ 15 (జనంసాక్షి)**
ప్రచారం కోసం మంత్రుల ఇళ్లను ముట్టడించడం ద్వారా ఒరిగేదేమీ లేదని, సమస్యల పరిష్కారం కోసం కూర్చొని చర్చిద్దాం అని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం మక్తల్‌లో అంగన్వాడీ టీచర్లు, సీఐటియు నాయకులు మంత్రి వాకిటి శ్రీహరి ఇంటి వద్ద ముట్టడికి వచ్చిన సందర్భంగా వారిని గౌరవంగా తన నివాసం ప్రాంగణంలోకి ఆహ్వానించి కూర్చొని సమస్యలను విన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 1975లో అంగన్వాడీ కేంద్రాలను ప్రారంభించిన తరువాత, సమాజానికి, ముఖ్యంగా గ్రామీణ బాలల ఆరోగ్యానికి, విద్యకు అవి ఎంతగానో తోడ్పడుతు న్నాయని గుర్తుచేశారు. అంగన్వాడీ టీచర్ల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్లు, ఆసరా పెన్షన్లు, గృహాలకు ఉచిత కరెంట్, సన్న బియ్యం సరఫరా వంటి పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు. ప్రస్తుతం టీచర్లు ఉంచిన అన్ని సమస్యలను త్వరలో జరిగే క్యాబినెట్ సమావేశంలో చర్చించి అమలు దిశగా కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐటియు జిల్లా అధ్యక్షుడు వెంకటరామరెడ్డి, ప్రాజెక్ట్ నాయకులు, మండల అధ్యక్షులు కలిసి 15 అంశాల వినతి పత్రాన్ని మంత్రికి అందజేశారు. మంత్రి వాకిటి శ్రీహరి వినతి పత్రాన్ని శ్రద్ధగా పరిశీలించి, సమస్యల పరిష్కారం కోసం కట్టుబడి ఉన్నామని, టీచర్ల న్యాయమైన డిమాండ్లు సాధించడానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయలు, టిచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన విజయవంతం చేయండి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**




**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 15 జనం సాక్షి :** సెప్టెంబర్ 17న వనపర్తి జిల్లాలో ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 17 న ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఐ.డి. ఒసి ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా చీఫ్ విప్ తెలంగాణ లెజిస్లేటివ్ కౌన్సిల్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రజాపాలన వేడుకల నిర్వహణ పై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## విస్తృతంగా పర్యటించిన ఎస్‌టియుటిఎస్ సంఘం నాయకులు

**మల్దకల్ సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** ఉపాధ్యాయుల విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు ఏర్పాటైన మొట్టమొదటి ఉపాధ్యాయ సంఘం అయిన ఎస్ టి యు టిఎస్ సంఘ సభ్యత్వము తీసుకొని బలపరచాలని సంఘ జిల్లా అధ్యక్షులు యూనుస్ పాష,జిల్లా ప్రధాన కార్య దర్శి పులిపాటి లక్ష్మణ్ కోరారు. సంఘము సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సోమవారం రాష్ట్ర కార్యదర్శి చెన్నకేశవులు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కృష్ణయ్య,మల్దకల్ మండల అధ్యక్షులు కిషోర్,పెద్దపల్లి అమరవాయి,కేఆర్ చెరువు, తాటికుంట, మల్దకల్, బిజ్వారం తదితర గ్రామాల్లోని పాఠశాల సందర్శించి ఉపాధ్యాయులచే సభ్యత్వ నమోదు చేయించారు. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను, డీఏలను, మంజూరు చేయాలని,పిఆర్ సి ను ప్రకటించాలని కోరారు. టెట్ ఎగ్జామ్‌ను ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా నిర్వహించాలని, సబ్జెక్టుల వారిగా టెట్ పరీక్షను నిర్వహించి సడలింపులు ఇవ్వాలని కోరారు.



## విశ్వకర్మ జయంతిని విజయవంతం చేయండి

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 15 జనంసాక్షి**



వనపర్తి పట్టణంలోని బ్రహ్మంగారి దేవాలయం నందు శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతిని నిర్వహిస్తున్నట్లు వనపర్తి పట్టణ స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు గన్నోజు మోహన చారి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞం మహెూత్సవం అంగరంగ వైభవంగా బ్రహ్మంగారి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నాడు జరుగుతుందని, ఉదయము 10 గంటలకు విశ్వకర్మ అభిషేకము 11 గంటలకు పూజలు హెూ మము పూర్ణాహుతి మధ్యాహ్నము తీర్థ ప్రసాద, అన్నప్రసాద వితరణ, సాయంత్రం నాలుగు గంటల 30 నిమిషాలకు శ్రీ వీరాట్ విశ్వకర్మ భగవాను ఊరేగింపు జరుగునని, పట్టణభక్తులందరూ విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**మల్దకల్ సెప్టెంబర్ 15 (జనంసాక్షి)**



మండల పరిధిలోనిమల్లెందొడ్డి గ్రామానికి చెందిన పద్మ ఈనెల 11వ తేదీభర్త పై కాగిన నూనె పోసింది.భార్యాభర్తల మధ్య ఉన్న తగాదాల వల్ల సంఘటన చోటు చేసుకుంది. ముల్లుంటి వెంకటేష్ (30) అనే వ్యక్తి కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. భార్య పద్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## విశ్వకర్మ జయంతిని విజయవంతం చేయండి

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 15 జనంసాక్షి**
వనపర్తి పట్టణంలోని బ్రహ్మంగారి దేవాలయం నందు శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతిని నిర్వహిస్తున్నట్లు వనపర్తి పట్టణ స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు గన్నోజు మోహన చారి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞం మహెూత్సవం అంగరంగ వైభవంగా బ్రహ్మంగారి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతుందని, ఉదయము 10 గంటలకు విశ్వకర్మ అభిషేకము 11 గంటలకు పూజలు హెూమము పూర్ణాహుతి మధ్యాహ్నము తీర్థ ప్రసాద, అన్నప్రసాద వితరణ, సాయంత్రం నాలుగు గంటల 30 నిమి షాలకు శ్రీ వీరాట్ విశ్వకర్మ భగవాను ఊరేగింపు జరుగునని, పట్టణ భక్తులందరూ విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# పెన్షన్లు పెంచే వరకు పోరాటం

## మహబూబ్ నగర్ రూరల్ తాసిల్దార్ కార్యాలయం ముందు మహా ధర్నా




**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 15 (జనం సాక్షి):** ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీనీ నెరవేర్చే వరకు, వికలాంగులకు 6 వేలు, చేయూత పెన్షన్ దారులకు 4వేల పెన్షన్ పెంచే వరకు పోరాటం చేస్తూనే ఉంటామని వికలాంగులు హెచ్చరించారు.

మహబూబ్ నగర్ జిల్లా రూరల్ మండల తహసిల్దార్ కార్యాలయం ముందు వికలాంగుల హక్కుల పోరాట సమితి చేయూత పెన్షన్దారుల హక్కుల పోరాట సమితి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఇరవై నెలలు గడుస్తున్నా పెన్షన్ల మీద ఒక్క మాట కూడా మాట్లాడకుండా 45 లక్షల మంది పెన్షన్ దారులతో పాటు కొత్తగా ధరఖాస్తు చేసుకున్న మరో 10 లక్షల మందిని రేవంత్ రెడ్డి మోసం చేశారని మండిపడ్డారు. వికలాంగులను మోసం చేసిన ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి అర్హుడు కాదని, ఆయన హామీలు ఎన్నికల ముందు ఒక మాట ఎన్నిక అయిన తర్వాత ఒక మాటగా అబద్ధాల ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోతారని మండిపడ్డారు. ఈ పోరాటం ఇంతటితో ఆగిపోదని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకునే వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పైన పోరాటం కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు. ఈనెల 20వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల ముందు నిరవధిక దీక్ష ధర్నా కొనసాగిస్తామని హెచ్చరించారు. అనంతరం రూరల్ మండల తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కమలాకర్ మాదిగ, గాజులపేట వెంకటేష్, కిరణ్, మెడికల్ శ్రీను, చెన్నయ్య, రాజేందర్, వృద్ధులు వితంతువులు పెన్షన్ దారులు పాల్గొన్నారు.



## లైబ్రరీ సెస్‌ను వెంటనే చెల్లించాలి

**- అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య**

**వనపర్తి బ్యూరో, సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** జిల్లా గ్రంథాలయ సంస్థలకు చెల్లించాల్సిన పెండింగ్ లైబ్రరీ సెస్‌ను వెంటనే చెల్లించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్‌లో పెండింగ్ లైబ్రరీ సెస్ చెల్లింపు అంశంపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయాలు సామాజిక ఆస్తులని, కాబట్టి వాటిని సక్రమంగా నిర్వహించేందుకు జిల్లా గ్రంథాలయ సంస్థలకు చెల్లించాల్సిన పెండింగ్ లైబ్రరీ సెస్‌ను వెంటనే చెల్లించాలని అన్నారు. ప్రాపర్టీ దారులు కట్టే టాక్స్‌లో 8 శాతం గ్రంథాలయాలకు వెళ్తుందని, అది సకాలంలో గ్రంథాలయాలకు చేరితేనే సరైన నిర్వహణ ఉంటుందని తెలిపారు. మున్సిపాలిటీలు, పంచాయతీల పరిధిలో గ్రంథాలయాలకు చెల్లించాల్సిన పెండింగ్ సెస్ బకాయిలను వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ అంశంపై నెలాఖరులో మరోసారి సమావేశం నిర్వహిస్తామని అప్పటిలోపు సంబంధిత అధికారులు తమ పరిధిలోని గ్రంథాలయాల సెస్ పెండింగ్ బకాయిలపై పూర్తి వివరాలతో రావాలని ఆదేశించారు.సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి రఘునాథ్, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

### చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ..

# విద్యార్థినిలకు పరిశుభ్రతపై అవగాహన






**మిడ్జిల్ సెప్టెంబర్ 15 (జనం సాక్షి)**
మండలంలోని అన్ని గ్రామాలలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ఉన్న విద్యార్థినిలకు వ్యక్తిగత పరిశుభ్రత, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జడ్జి, లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రెటరీ డి ఇందిరా విచ్చేసి విద్యార్థుల పై వేధింపులు, ఫోక్సో చట్టం పైన రాజ్యాంగంలోని హక్కుల పైన అవగాహన కల్పించారు. పలువురు వ్యక్తులు మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో జరుగుతున్న విషయాలు,మత్తు పదార్థాల వినియోగం, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై తెలుసుకొని తల్లిదండ్రులకు, అన్నా తమ్ముళ్లకు, అక్కా చెల్లెళ్లకు అవగాహన కల్పించాలని అన్నారు. బాగేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి, డాక్టర్ మాధవి మాట్లాడుతూ విద్యార్థినిలు పీరియడ్స్ సమయంలో అధిక భాద అనుభవిస్తూ ఒత్తిడికి గురికాకుండా అలాంటి సమయంలో పౌష్టిక ఆహారాన్ని తీసుకొని మనోధైర్యాన్ని కలిగి ఉండాలని సూచించారు. చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థినిలు తాము దేంట్లో తక్కువ కాదని ఎల్లవేళలా ఆత్మస్థైర్యంతో మనోధైర్యాన్ని కలిగి ఉండి ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు, మండల విద్యాధికారి వెంకటయ్య, నాయకులు మాజీ ఎంపిటిసి గౌస్, సంపత్ కుమార్, కేజీబీవీ ఎస్ఓ కవిత, వనజ టీచర్, ఎంవీఎస్ ఫంక్షనల్ విజయ్ కుమార్, చేయూత సంస్థ ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, కోశాధికారి రాఘవేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రాజేష్, అశోక్ కుమార్, శ్రీనివాసులు, భీమ్ రాజ్, పాషా, జోసెఫ్, విజయ్, వెంకట్ రెడ్డి, జోసెఫ్ రాణి పెట్, వివిధ పాఠశాలల విద్యార్థినిలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించకపోతే పోరాటం: సిపిఐ



**వనపర్తి టౌన్ సెప్టెంబర్ 15 జనంసాక్షి**
ప్రజా సమస్యలను పారదర్శకంగా పరిష్కరించకపోతే పోరాటం చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయరాములు అన్నారు. సోమవారం వనపర్తి ఆఫీసులో పృథ్వీనాదం అధ్యక్షతన వనపర్తి పట్టణ కౌన్సిల్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ఎంపికలో లోపాలు ఉన్నాయని, అర్హులైన పేదలకు అందటం లేదన్నారు. జిల్లాలో రైతులకు యూరియా ఎరువులు అందక గోస పడుతు న్నారని తగినంత యూరియా అందించాలన్నారు. యూరియా సరఫరాలో వైఫల్యాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు నెట్టుకొని బాధ్యతలు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. రైతులు క్యూలో గంటల తరబడి నిలబడి ఆకలి దప్పులకు అల్లాడుతున్నారని అయినా ప్రభుత్వం చెల్లించటం లేదన్నారు. కేంద్రం రాష్ట్రానికి కేటాయించిన యూరియా కోట మొత్తాన్ని వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. సెప్టెంబర్ 17న తెలంగాణ సాయుధ రత్తంగా పోరాట వారోత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు పట్టణ కన్వీనర్ జయమ్మ, పట్టణ మాజీ సహాయ కార్యదర్శి ఎర్ర కురుమయ్య, జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు పృథ్వీనాదం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎత్తం మహేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లపై సమగ్ర సమాచారం కోరిన నర్వ బీజేపీ నాయకులు

**నర్వ సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** ఇందిరమ్మ ఇండ్లపై నర్వ మండల బిజెపి నాయకులు సమగ్ర సమాచారం కోరారు. సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం పౌర సమాచార అప్పిలేటు అధికారి ఎంపీడీవో శ్రీనివాస్‌ను నర్వ మండలంలోని 19 గ్రామ పంచాయతీలకు సంబంధించి ఇందిరమ్మ ఇండ్ల పై మండలానికి మొత్తం ఎన్ని ఇండ్లు మంజూరు అయినాయి ఎంతమంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ ఇచ్చారు తదితర పనుల గురించి పూర్తి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పసుల నీరజ్ అడ్వకేట్ మాజీ ఎంపీటీసీ ఉందెకోడ్,బిజెపి జిల్లా సభ్యురాలు లలిత వెంకటరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి విజయరాం,మండల నాయకులు మహేష్ గౌడ్, రాంపురం సతీష్ ,నరేందర్ గౌడ్ పాల్గొన్నారు.





## యం.బి.ఒలీవ చర్చి ఫంక్షన్ హాల్ నిర్మాణానికి విరాళం

**మల్దకల్ సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం బిజ్వారం గ్రామంలోని సోమవారంనూతన యం.బి.ఒలీవ చర్చి ఫంక్షన్ హాల్ నిర్మాణానికి తన వంతు సహాయంగా 20 వేలు రూపాయలను బిఆర్ఎస్ గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి బాస్ హనుమంతునాయుడు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా గద్వాల పట్టణంలోని వారి స్వగృహంలో గ్రామ కమిటీ సభ్యులకు నగదును అందజేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాలిక అదృశ్యం కేసు నమోదు

**రేవల్లి, సెప్టెంబర్ 15 (జనంసాక్షి)**
ఏదుల మండలంలోని చెన్నారం గ్రామానికి చెందిన బంకల పూజ తండ్రి రాములు, వయసు 19 సంవత్సరాలు, తేది 13.09.2025 రోజు ఉదయం హైదరాబాద్ కి వెళ్తున్నాను అని చెప్పి బస్ లో వెళ్లింది. అప్పటి నుండి ఫోన్ కలవట్లేదు, ఆమె తండ్రి రాములు ఆమె కోసం వెతికిన ఆచూకీ లబించలేదు. సోమవారం రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రేవల్లి మండల హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ తెలిపారు.








# అంగన్వాడి టీచర్లకు పోషణ్ భీ, పధాయ్ భీ పై శిక్షణ

**గట్టు, సెప్టెంబర్ 15 (జనం సాక్షి) :** అంగన్వాడి టీచర్లకు పోషణ్ భీ, పధాయ్ భీ, కార్యక్రమంపై సోమవారం శిక్షణ ఇచ్చారు. మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ పోషణ్ భీ, పధాయ్ భీను ప్రారంభించింది, అంటే పోషణతో పాటు విద్య. ఇది మిషన్ సాక్షం అంగన్‌వాడీ, పోషణ్ 2.0 కింద ప్రారంభ బాల్య సంరక్షణ మరియు విద్య కార్యక్రమం.6 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలందరి సమగ్ర అభివృద్ధిని నిర్ధారించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది, జాతీయ విద్యా విధానం 2020 ఎన్ఈపి కింద గుర్తించబడిన కీలకమైన అభివృద్ధి డొమైన్‌లలో వారి నైపుణ్యాలను పెంపొందించడంపై దృష్టి సారించింది. అంటే శారీరకమోటార్, అభిజ్ఞా, సామాజిక-భావోద్వేగ-నైతిక, సాంస్కృతిక కళాత్మకం, 'పోషన్ భీ పధాయ్ భీ' కింద కమ్యూనికేషన్ మరియు ప్రారంభ భాష, అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం అభివృద్ధి, ఇది జాతీయ విద్యా విధానం ఎన్ ఈ పి 2020, మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన ఈసీసీఈ టాస్క్‌ఫోర్స్ సిఫార్సులను అనుసరించి రూపొంది ంచబడింది. ఈ కార్యక్రమంలో ఏసిపిడిఓ అక్షదీప్తి, ఎంపీడీవో చెన్నయ్య,సూపర్వైజర్స్ సంధ్యారాణి ,పుష్పావతి ,శశికళ, కృష్ణ, సరోజ, అంగన్వాడి టీచర్లు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది.

# సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలి

**జడ్చర్ల, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):**
సీనియర్ ఉపాధ్యాయులకు టెట్‌లో మినహాయింపు ఇవ్వాలని తపస్ నాయకులు కోరారు. 2010 సంవత్సరానికి ముందు ఉద్యోగంలో ప్రవేశించిన ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని తపస్ పాలమూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ల ద్వారా ప్రధాన మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఎన్సిటిఈ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులైన ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుండి ఉపశమనం కలిగేలా అత్యున్నత న్యాయ స్థానం ఇచ్చిన తీర్పుపై కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని మేలు చేయాలని తపస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు అన్ని జిల్లా కలెక్టర్ ల ద్వారా అఖిల భారత రాష్ట్రీయ శైక్షిక్ మహా సంఘ్ అనుబంధ సంఘాలు, తెలంగాణ తపస్ ప్రధాన మంత్రికి మెమోరాండం ఇవ్వడం జరిగిందని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొల్లం సునీల్ కుమార్, బాబు నాయుడు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు కర్ణాకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్, రాజశేఖర్, అంజిల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సునీతమ్మ దీక్ష మూడు మండలాలకు సుభిక్ష

**కౌడిపల్లి సెప్టెంబర్ 15, (జనంసాక్షి)**
కౌడిపల్లి మండల కేంద్రంలో రైతులకు అసంపూర్తిగా అందుతున్న విద్యుత్ కోతలతో సతమతమవుతున్న రైతన్నల హరిగోశ, బోరు మోటార్లు కాలడం,సరైన టైం కు,విద్యుత్తు రాకపోవడంలో వోల్టేజ్ రిపేర్లు అంతరాయం తోఎప్పుడు ఎల్సీల రిపేర్లతో విద్యుత్ సంక్షోభం రైతన్నల హరిగోశ చూసి స్పందించిన నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, 11వ తేదీ గురువారం రోజున కౌడిపల్లి బస్టాండ్ ఎదుట (765) జాతీయ రహదారిపై భారీ ఎత్తున రైతులు, నాయకులను కలుపుకొని అన్ని మండలాల నాయకులతో కలిసి సునీతమ్మ నిరసన దీక్ష చేపట్టారు. సుమారు రెండు గంటలకు పైగా చేసిన దీక్షతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. దీక్షలో కూర్చుని గత కెసిఆర్ ప్రభుత్వంలో నాణ్యమైన విద్యుత్ అందించారు. రిప్పపాటు కరెంటు పోకుండా 24 గంటలనాణ్యమైన విద్యుత్ అందించారు. ఎలక్షన్లో తప్పుడు మాటలతో



గద్దెనెక్కిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన ఎందుకు కరెంటును ఇవ్వలేకపోతుందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దీక్షకు స్పందించిన ప్రభుత్వం ఎట్టకేలకు 50 ఎంవిఏ బూస్టర్‌ను కౌడిపల్లికి అందించారు. ఆదివారం నాడు కౌడిపల్లి సబ్ స్టేషన్కు చేరుకోవడంతో సంతోషం వ్యక్తం చేసిన మాజీ సి డి సి చైర్మన్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు చిలుముల దుర్గారెడ్డి, బిఆర్ఎస్ నాయకులతో కలిసి మాట్లాడుతూ... దీక్ష చేసిన ప్రతిఫలం కౌడిపల్లి, చిలిపిచేడ్, కొల్చారం, మూడు మండలాలకు రైతన్నల పాలిట విద్యుత్ సుభిక్షం కానున్నదని సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు బీస పురుషోత్తం, బిఆర్ఎస్ మండల యూత్ ప్రెసిడెంట్ మంగల్ పర్తి సందీప్, ఉపాధ్యక్షులు మల్లికార్జున్ గౌడ్, నాయకులు సంగప్ప, మాజీ ఎంపీటీసీ గొర్రె రవి, రవిసాగర్, పోల నవీన్, దేవులపల్లి గ్రామ అధ్యక్షులు యాదుల్,బచ్చుల నవీన్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలు సత్వరం పరిష్కారం అయ్యేలా చూస్తా

**- మధుసూదన్ రెడ్డి, అధ్యక్షులు,చిన్న ఘనపూర్ సహకార సంఘం - బాధ్యతలు స్వీకరించిన నూతన పాలకవర్గం**



**జనం సాక్షి/ కొల్చారం**
చిన్న ఘనపూర్ సహకార సంఘానికి నియమించిన నూతన పాలకవర్గ సభ్యులు, చైర్మన్ మధుసూదన్ రెడ్డిలు సోమవారం బాధ్యతలు చేపట్టారు.. సహకార సంఘంలో గతంలో 9 మంది డైరెక్టర్లు ఉండగా వారిలో నలుగురు డిఫాల్టర్లుగా ఉండడం తో పాలకవర్గంలో నుండి నలుగురు సభ్యులను తొలగిస్తూ మిగిలిన ఐదుగురు సభ్యులతోజిల్లా సహకార అధికారి కరుణాకర్ నూతన పాలకవర్గాన్ని నియమించారు. ఈ మేరకు సహకార సంఘం అధ్యక్షులుగా నూతన సభ్యులు మధుసూదన్ రెడ్డిని ఎన్నుకోవడంతో మధుసూదన్ రెడ్డి సోమవారం చిన్న ఘనపూర్ సహకార సంఘం అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించారు. వైస్ చైర్మన్ గా పి నరేష్ గౌడ్ బాధితుల స్వీకరించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి నరేష్ గౌడ్ లు మాట్లాడుతూ సహకార సంఘంలో రైతులకు సమస్యలు తలెత్తకుండా ఎరువులు విత్తనాలు సరఫరా చేయడంతో పాటు సకాలంలో రైతుల ధాన్యం తూకం వేసి విలువలకు తరలించేలా చర్యలు చేపట్టనున్నట్లు రైతుల సమస్యలు తన దృష్టికి తీసుకెళ్తే సత్వారం పరిష్కారం అయ్యేలా చూస్తానని నూతన చైర్మన్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ మందనాగులు మాజీ డైరెక్టర్లు మల్లేశం నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# 'మక్కిన బియ్యాన్ని మధ్యాహ్న భోజనం'కు స్పందన



**మల్దకల్ సెప్టెంబర్ 15 (జనంసాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం అమరవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మక్కిన బియ్యాన్ని మధ్యాహ్న భోజన పథకం అనే వార్త కథనానికి సోమవారం అధికారులు స్పందించారు. తాసిల్దార్ ఝాన్సీరాణి, ఇన్చార్జి ఎంఈఓ సురేష్ పాఠశాలను సందర్శించారు.ఆగస్టు నెలలో వచ్చిన మధ్యాహ్న భోజనం బియ్యాన్ని అధికారులు పరిశీలించారు. ఒక సంచిలో మక్కిన బియ్యం ఉండడంతో జిల్లా అధికారులకు సమాచారాన్ని అందించి నాణ్యమైన బియ్యాన్ని అందించాలని ఆదేశాలు జారీ చేశారు. ఇలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని తాసిల్దార్ జిల్లా సివిల్ సప్లై అధికారులకు ఆదేశించారు. తహసిల్దార్ వెంట ఆర్ఐ సీనియర్ అసిస్టెంట్ కరీం, ఆర్ఐ మహేందర్, స్థానిక జిహెచ్ఎం నరేష్,ఎమ్ఐ కోఆర్డినేటర్ వెంకటేష్ పాల్గొన్నారు.

# పంచతంత్ర పాఠశాల ఉపాధ్యాయులకు హరీష్ సన్మానం

**చేర్యాల సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :**
చేర్యాల మండల కేంద్రంలోని పంచతంత్ర ప్రైవేట్ పాఠశాల చెందిన ఉపాధ్యాయులను సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు శాలువాతో ఘనంగా సత్కరించారు. గురుపూజోత్సవం సందర్భంగా సిద్దిపేట పట్టణంలో బిఎస్ఎన్ఎల్ గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో



పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు ఏ.వర్షిని, జీ. స్నేహాలను అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్యామల మాట్లాడుతూ తమ పాఠశాల ఉపాధ్యాయులను గౌరవిస్తూ ఉపాధ్యాయుల సేవలను గుర్తించి సన్మానం చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తోటి ఉపాధ్యాయులు చంద్రిక, అనూష, రమాదేవి,ఉమాదేవి, శ్రావణి, సుధా, జి.అనూష లాస్య పాల్గొన్నారు.

# 'ఆత్మహత్యలు నివారించాలి'

**సంగారెడ్డి టౌన్ సెప్టెంబర్ 15 (జనం సాక్షి):** ఆత్మహత్యలు నివారించాలని ప్రజలు మనో ధైర్యన్ని పెంపొందించుకోవాలని సంగారెడ్డి జిల్లా కేంద్రం జిజిహెచ్ ఆస్పత్రిలో సైకాల జిస్ట్ బృందం ఆధ్వర్యంలో సోమవారం అవ గాహన కార్యక్రమాన్ని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. సెప్టెంబర్ 10న ఆత్మహత్యల నివారణ దినోత్సవములో భాగంగా మానసిక వైద్య సిబ్బంది అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మానసిక వైద్య బృందం డాక్టర్లు మాట్లాడుతూ ప్రజలు మానసిక ఒత్తిడికిలోనై ఆత్మహత్య బారిన పడుతున్నారని ఆత్మహత్యలను నివారించాలని మనోధైర్యాన్ని తెచ్చుకొని ధైర్యంగా



ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ రవికుమార్ డాక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి

**- మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 15(జనం సాక్షి):** మహబూబ్ నగర్ కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని సంబందిత జిల్లా స్థాయి అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహ రెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 123 ఫిర్యాదులు అందాయి. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జడ్పీ సీఈఓ వెంకట రెడ్డి, డిఆర్డిఓ నర్సింహులు, ఆర్డిఓ నవీన్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 15(జనం సాక్షి):** సమస్యలు పరిష్కరించాలని ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దరఖాస్తుదారుల సమస్యలు నేరుగా అడిగి తెలుసుకుని 96 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరిష్కారంలో జాప్యం చేయొద్దని సంబంధిత శాఖాధికారులు సమస్య పరిష్కారానికి కృషి చేయాలని దరఖాస్తులను ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ప్రతి దరఖాస్తు పరిష్కార స్వభావాన్ని పిర్యాదుదారునికి తెలియ చేయాలని తెలిపారు. అదనపు కలెక్టర్ నగేష్ డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్‌డిఓ పిడి శ్రీనివాసరావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**దరఖాస్తులను పరిష్కరించాలి : కలెక్టర్ హైమావతి**



**సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి) ఫ** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు. అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 152 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ టీ ప్రావీణ పి. ప్రావీణ్య**



**సంగారెడ్డి, సెప్టెంబర్ 15 (జనం సాక్షి)**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ, అందిన ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 27 ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, నిర్దిష్ట కాలపరిమితి లోపల పరిష్కరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు.

**ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించండి**

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 15 జనంసాక్షి**
ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**గద్వాల జిల్లా ప్రజావాణికి 69 ఫిర్యాదులు**



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 15 (జనం సాక్షి)**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 69 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు,అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**నంగునూరు సెప్టెంబర్ 15 (జనం సాక్షి)**
నంగునూరు మండలం గట్ల మల్యాల గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 2010 -2011 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు మాట్లాడుతూ 15 సంవత్సరాల తర్వాత అందరం ఒకచోట కలవడం, పాత జ్ఞాపకాలు నెమరు వేసుకోవడం, సాధక బాధకాలు పంచుకోవడం,మధురానుభూతిని కలిగించిందని అన్నారు. పూర్వ విద్యార్థులు పూర్వ ఉపాధ్యాయులకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ ప్రధాన ఉపాధ్యాయులు బెజగం వెంకటయ్,య రాజయ్య,పార్థసారథి , గంగాభవాని ఇందిరా, గోవిందం, బాబు, తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వం పెన్షన్లు పెంచే వరకు విశ్రమించం

**- నంగునూరు తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా**

**- ఎంఎంఎస్‌పి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పెర్కా పరశురాములు**

**నంగునూరు, సెప్టెంబర్ 15 (జనం సాక్షి) :** ప్రభుత్వం వికలాంగుల, మహిళల వృద్ధుల, బీడీ కార్మికుల పెన్షన్లు పెంచే వరకు విశ్రమించ బోమని ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు పెరిక పరశురాములు, మాదిగ వికలాంగుల పోరాట సమితి నాయకులు కట్కూరి యాదగిరి అన్నారు. నంగునూరు తహసిల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం మహా ధర్నా కార్యక్రమం విహెచ్‌పిఎస్ సిహెచ్‌పిఎస్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం రాష్ట్ర వ్యాప్తంగా జరిగే మహాధర్నా కార్యక్రమంలో భాగంగా నంగునూరు మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు. వికలాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు చేనేత గీత బీడీ కార్మికుల పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పెర్క పరశురామ్ మాదిగ వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు కట్కూరి యాదగిరి సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి ఖేమాసారం అశోక్ నంగునూరు ఎంఎస్పి మండల అధ్యక్షులు దేవులపల్లి బాలరాజు ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి ఆరేపల్లి కనకయ్య ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు దేవులపల్లి హరిబాబు దేవులపల్లి శంకర్,వృద్ధుల హక్కుల పోరాట సమితి నాయకులు,చింతల యాదయ్య,దేవులపల్లి చంద్రయ్య,సిర్రం పోచయ్య,దేవులపల్లి బాలయ్య పాల్గొన్నారు.



# ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి : ఏబీవీపీ

## - మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిరసన, ధర్నా, అరెస్ట్

**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 15(జనం సాక్షి):**



విద్యార్థులకు సంబందించిన ఫీజు రీయి ంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడు దల చేయాలని డిమాండ్ చేస్తూ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో విద్యార్థులు ధర్నా నిర్వ హించారు. అఖిల భారతీయ విద్యార్థి పరిష త్ ఆద్వర్యంలో పట్టణంలోని న్యూ టౌన్ నుం చి తెలం గాణ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహిం చారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ డబ్బులు రాకపోవడంతో రాష్ట్రం అంతటా దాదాపు 13 లక్షల మంది బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు కష్టాలు పడుతున్నారని మండిపడ్డారు. ప్రైవేట్ కాలేజీ యాజ మాన్యా లు విద్యార్థులపై ఒత్తిడి పెంచి, బలవంతంగా ఫీజులు వసూలు చేస్తున్నారని వాపోయారు. చదువులు పూర్తి అయినా సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు కాలేజీల చుట్టూ తిరుగుతూ అవమానాలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం విద్యార్థుల్ని పట్టించుకోకపోవడంతో ప్రజలు గద్దె దిం చేశారని ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రభు త్వం కూడా అదే నిర్లక్ష్య వైఖరి చూపుతోందని మండిపడ్డారు. ఇది విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడటమే అని తీవ్రంగా విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు వెంట నే విడుదల





చేయకపోతే రాష్ట్రం అంతా పెద్ద ఎత్తున ఆందోళనలు మరింత ఉధృతం చేస్తా మని హెచ్చరించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి వెళ్తుండగా పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో పాలమూరు జిల్లా కన్వీనర్ సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివ సాగర్, నగర కార్యదర్శి శివ ప్రసాద్, శివరాం, శ్రీకాంత్, నరేష్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

### స్కాలర్ షిప్‌లను వెంటనే రిలీజ్ చేయాలి

**జడ్చర్ల, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు పాలమూరు జిల్లా కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ పాలమూరు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా విభాగ్ కన్వీనర్ నరేష్ తేజ మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్రం అంతటా దాదాపు 13 లక్షల మంది బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు కష్టాలు ఎదుర్కొంటున్నారని, ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్ డబ్బులు రాకపోవడంతో ప్రైవేట్



కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి పెంచి, బలవంతంగా ఫీజులు వసూలు చేస్తుండడంతో అప్పులు తెచ్చి కాలేజీలు నడపలేమంటూ పరీక్షలను బహిష్కరిస్తున్నారు. చివరికి మోసపోతున్నది మాత్రం నిరపరాధ విద్యార్థులని మండిపడ్డారు. సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు కాలేజీ చుట్టూ తిరుగుతూ అవమానాలు ఎదుర్కొంటున్న, ప్రభుత్వం విద్యార్థుల్ని పట్టించు కోవడం లేదని, ప్రభుత్వ మొండి వైఖరి విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడటమే నని తీవ్రంగా విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు వెంటనే రిలీజ్ చేయకపోతే ఏబీవీపీ రాష్ట్రం అంతటా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తుందనీ, అవసరమైతే ఉద్యమం మరింత ఉధృతం చేస్తాం అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాలమూరు జిల్లా కన్వీనర్ సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివ సాగర్, నగర కార్యదర్శి శివ ప్రసాద్, శివరాం, శ్రీకాంత్, నరేష్, చరణ్, నవీన్, సిద్ధు, టిల్లు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు నిధులు విడుదల చేయాలి

**- కలెక్టర్‌కి వినతి పత్రం**

**చారకొండ సెప్టెంబర్ 15 (జనంసాక్షి)**



మండల కేంద్రంలోని రెండవ విడత దళిత నిధులు మంజూరు చేయాలని మండలానికి చెందిన ఆయా గ్రామాల లబ్ధిదారులు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత బిఆర్ ఎస్ ప్రభుత్వంలో కెసిఆర్ ప్రవేశ పెట్టిన దళిత బంధు పథకం చారకొండ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి మొదటి విడత నిధులు మంజూరు చేసిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రెండో విడత విడుదలైన నిధులు మంజూరు జాప్యం జరిగిందనీ అన్నారు. చారగొండ మండలంపై దృష్టి సాగించి 279 లబ్ధిదారులకు ప్రభుత్వం చొరవ తీసుకొని నిధులు మంజూరు చేసి యూనిట్లను వెంటనే పంపిణీ చేయాలన్నారు. కోట్రా గణేష్, వంకేశ్వరం రమేష్,పంజాగుల శంకర్,రాకేష్,శేఖర్, గిరిబాబు, కలకొండ నాగరాజు,కొప్పు నరేష్,జంతుక శంకర్,కొండ్రపల్లి హరీష్,కావలి శ్రీశైలం,జంతుక గణేష్.నల్ల లింగం, గ్యారవెంకటయ్య, కావలి శివ, జంతుక శంకర్,బండపల్లి నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

## నేడు బైరాన్ పల్లిలో అమరవీరుల సంస్మరణ సభ

**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 15 :**



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల సంస్మరణ సభ వారోత్సవాల సందర్భంగా నేడు బైరాన్ పల్లిలో జరిగే అమరవీరుల సంస్మరణ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ చుక్కరాములు పాల్గొననున్నారు. ఉదయం గాంధీ సెంటర్ నుండి బారి బైక్ ర్యాలీతో బైరాన్ పల్లి వరకు చేరుకొని సభను ప్రారంభించనున్నట్లు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి మావో వెంకట్, సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తం

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెడ్ కానిస్టేబుల్ కుర్మయ్య సూచించారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు సోమవారం నారాయణపేట మండలం అప్పక్ పల్లి లో రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రజలకు సైబర్ నేరాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా హెడ్ కానిస్టేబుల్స్ కురుమన్న, అశోక్ లు మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో టెక్నాలజీ తో పాటు సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. సైబర్ నేరాలపై నారాయణపేట రూరల్ లో ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిం



చిన వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. రూరల్ పోలీసులు ప్రదీప్, ఆనంద్, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్అండ్ బి రోడ్డుపై నేల వాలిన వృక్షం

**– నిలిచిన వాహనాల రాకపోకలు**

**న్యాల్ కల్, సెప్టెంబర్ 15, (జనం సాక్షి) :**



అల్లాదుర్గం – మెటల్ కుంట రోడ్డు, న్యాల్ కల్ మండలం, రుక్మాపూర్ గ్రామ శివారులోని ఆర్అండ్బి రోడ్డుపై భారీ వాహనాలు రాకపోకలు నిలిచి పోయాయి. సోమవారం మధ్యాహ్నం ఓ వృక్షం రోడ్డు పై పడడంతో దాదాపు రెండు గంటలకు పైగా భారీ వాహనాలు, ఆర్టీసీ బస్సుల రాకపోకలు నిలిచిపోయాయి. నేల వాలిన చెట్టు ప్రక్కన వరద నీరు పారడంతో చెట్టు కింది భాగం, చెట్టు వేళ్ళు వరద ఉధృతికి తెగడంతో చిన్నపాటి గాలికి వృక్షం రోడ్డుపై పడింది. విషయం తెలుసుకున్న మండల ఆర్అండ్బి అధికారి సంధ్యారాణి చర్యలు చేపట్టారు. ప్రవేట్ కార్మికులు, జేసిబీ ద్వారా వృక్షాన్ని తొలగించి వాహనాల రాకపోకలు కొనసాగేలా చర్యలు చేపట్టారు. దాదాపు రెండు గంటల పాటు భారీ వాహనాలు రోడ్డుపై నిలిచి పోవడంతో వాహన చోదకులు, ప్రయాణికులు ఒకింత ఇబ్బందులకు గురయ్యారు.

## పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన జిల్లా అధ్యక్షులు



**నర్సాపూర్ సెప్టెంబర్ 15 (జనం సాక్షి)**

కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ బాధ్యతలు చేపట్టి సంవత్సరం పూర్తయిన సందర్భంగా సోమవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ పిసిసి మహేష్ కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ మండల జిల్లా కమిటీలను త్వరలో ప్రకటించబోతామని పనిచేసే వారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందని కార్యకర్తలు ఆ దిశగా పనిచేయాలని సూచించినట్లు తెలిపారు.

# పకడ్బందీగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ

**- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి.సుదర్శన్ రెడ్డి**

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 15 (జనం సాక్షి)**

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల పరిధిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026 ప్రక్రియను పకడ్బందీగా చేపట్టేందుకు సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈ.ఆర్.ఓలతో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియపై సన్నాహక సమావేశం జరిపారు. కేంద్ర ఎన్నికల సంఘం నుండి ఆదేశాల అందిన వెంటనే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను చేపట్టాల్సి ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సీ.ఈ.ఓ సూచించారు. ఎలాంటి పొరపాట్లు, తప్పిదాలకు తావులేకుండా ఈ ప్రక్రియను పూర్తి చేసేలా



సన్నద్ధం కావాలన్నారు. 2002 ఓటరు జాబితాతో 2025 జాబితాను సరిపోల్చుకోవాలని సూచించారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణపై సూపర్వైజర్లు, బీ.ఎల్.ఓలకు శిక్షణలు అందించాలని అన్నరు.వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ బి.యం.సంతోష్ అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఆర్.డి.ఓ.అలివేలు, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి బాధ్యత పెంచుతుంది : జిల్లా ఎస్పీ



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** పదోన్నతి ఉద్యోగికి బాధ్యత పెంచుతుందనీ జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం అన్నారు. ప్రజలకు బాధ్యతాయుతంగా సేవలందిస్తే సమాజంలో పోలీసుల పట్ల గౌరవ మర్యాదలు పెరుగుతాయని తెలిపారు.దామరగిద్ద పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న హెడ్ కానిస్టేబుల్ తిమ్మారెడ్డి ఏ ఎస్సై గా పదోన్నతి పొందారు. సోమవారం ఉదయం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ కార్యాలయంలో పూలమొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ చేతుల మీదుగా పదోన్నతి పొందిన తిమ్మారెడ్డికి ఏ ఎస్సై గా వన్ స్టార్ ను అలంకరించి అభినందనలు తెలియజేసారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుందని అలాగే పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసుల పట్ల భరోసా, నమ్మకాన్ని కలిగించడంతో పాటు, నిరుపేద ప్రజలకు పోలీసులు అండగా నిలవాలని తెలిపారు. పదోన్నతి పొందిన తిమ్మారెడ్డి నాగర్ కర్నూలు జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రియాజ్ హూల్ హాక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి) :**ఆరోగ్య సంరక్షణకు మొదటి ప్రాధాన్య త ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. సోమవారం వీడియో కాన్ఫ రెన్స్ హాల్‌లో స్వస్త్ నారీ, శశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం పై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. స్వస్త్ నారీ, శశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 17 సెప్టెంబర్ నుంచి 2 అక్టోబర్ వరకు స్క్రీనింగ్ ,సంరక్షణ:ఎన్ సి డి లు, టిబి (దుర్బలంగా ఉండే మహిళలు), రక్తహీనత (గిరిస్, మహిళలు), సికిల్ సెల్ %c% తలసేమియా (జన్యు సలహా కార్డులతో), ఏఎం సి, ఇమ్యునైజేషన్ అవగాహన,కౌన్సెలింగ్ తదితర వాటిపై 12 రోజులపాటు కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, అధికారులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సకాలంలో రుణాలు మంజూరు చేయాలి



**- నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి**

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 15 (జనం సాక్షి)**

అర్హులందరికీ సకాలంలో రుణాలు మంజూరు చేయాలని, పెండింగ్ పెట్టరాదని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి బ్యాంకర్లకు ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యలయంలోని కాన్ఫరెన్స్ హాలులో జూన్ 2025 మాసాంతపు జిల్లా స్థాయి బ్యాంకర్ల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వనపర్తి జిల్లాలో ముఖ్యమంత్రి ఆధ్వర్యములో నిర్వహించిన నిరుద్యోగులకు రుణ మేళ కార్యక్రమంలో జిల్లాకు రెండు వేల కోట్ల ఋణ లక్ష్యం కేటాయించడం జరిగిందని గుర్తుజేశారు. డిజిటల్ లైబ్రరీ, స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు యూనియన్ బ్యాంక్ వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో కలెక్టర్ బి.యం. సంతోష్ మాట్లాడుతూ, జిల్లాలో నిర్దేశించిన లక్ష్యాల మేరకు బ్యాంకులు పంట అనుబంధ రుణాలు, ఉపాధి యూనిట్ల స్థాపన, చిన్న, మధ్య తరహా, విద్యా, గృహ రుణాలతో పాటు ఇతర ప్రాధాన్యత రుణాలను అర్హులైన పేద ప్రజలకు మంజూరు చేయాలని సూచించారు. పీఎం విశ్వకర్మ యోజన పథకం క్రింద అర్హులైన లబ్దిదారులకు యూనిట్లను మంజూరు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎల్ డి ఎం శ్రీనివాస్ రావు, ఆర్.బి.ఐ. ఏ.జి.యం.చేతన్ గవర్కర్, నాబార్డ్ డిడియం మనోహర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు,బ్యాంకుల మేనేజర్లు,తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ స్థలం కాపాడాలని వినతి

**సెప్టెంబర్ 15 (జనంసాక్షి)**

మండలంలోని జూపల్లి గ్రామంలో ఉన్న సబ్ స్టేషన్ స్థలం అక్రమణకు గురైందని దానిని కాపాడాలని గ్రామస్తులు సోమవారం విద్యుత్ శాఖ డిఈ కి వినతి పత్రం అందజేశారు. 2002 – 03 సంవత్సరంలో సబ్ స్టేషన్ ఏర్పాటుకు పునాది వేయడం జరిగిందన్నారు. సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న ఖాళీ స్థలంలో ఉన్న కంచె ను జెసిబి సహాయంతో తొలగించి ,హద్దులను చెరిపేసి అక్రమంగా సబ్ స్టేషన్ స్థలాన్ని కొందరు అక్రమంగా కబ్జా చేసుకోవడం జరిగిందని వినతిలో పేర్కొన్నారు. కబ్జాకు గురైన సబ్ స్టేషన్ స్థలాన్ని పరిరక్షించాలని డిఈ ని కోరారు.

## చారకొండ సంత బొడ్రాయి నుండి పీర్ల సావడి వరకు నిర్వహించాలి

**- చారకొండ గ్రామ సభలో తీర్మానం**



**చారకొండ,సెప్టెంబర్15 (జనంసాక్షి) :** చారకొండ మండల కేంద్రంలో తై బజార్,ఇతర అంశాలపై సోమవారం రైతు వేదిక కార్యాలయంలో ప్రత్యేక అధికారి ఎంపీడీవో శంకర్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు.గ్రామసభ తీర్మానాలు తై బజార్ సంత(అంగడి)చారకొండ ప్రధాన రహదారిపై కాకుండా బొడ్రాయి నుండి పీర్ల సావడి వరకు నిర్వహించాలని తీర్మానించారు.పై తీర్మానంపై ఎవరైనా ఉల్లంఘిస్తే1000 రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని ప్రత్యేక అధికారి తెలిపారు.గ్రామంలో ఆరోగ్య పరిరక్షణకు డైరెక్ట్ పందుల బెడద ఎక్కువైందని, పందులను నివారించుటకు,గ్రామ పరిసర ప్రాంతాలలో కుక్కల బెడద ఎక్కువైందని, బజార్లో పిల్లలు వెళ్లడానికి భయపడుతున్నారని వాటిపైన గ్రామసభలో తీర్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి సంబంధిత శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శి,గ్రామ ప్రజలు,గ్రామ పెద్దలు,యువతి యువకులు పాల్గొన్నారు.

# ఎన్‌సిడి యాప్ చేయలేం

## కలెక్టర్‌కు ఏఎన్ఎంల వినతి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** జిల్లాలో పనిచేస్తున్న ఎ ఎం ఎం లు నాన్ కేబుల్ డిజిట్ యాప్ చేయలేమని సోమవారం ఉదయం కలెక్టర్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తా పాట్నాయక్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఇప్పటికే తమకు అనేక రకాల పనులతో పని వత్తిడి ఎక్కువ అయిందని దాంతో ఎన్‌డిడి యాప్ చేయలేమని విన్నవించారు ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఎ ఎన్ ఎం లు పాల్గొన్నారు.



# 22 నుంచి ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షలు

– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 15 (జనం సాక్షి):** జిల్లాలో ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పక్కా ప్రణాళిక ద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ ఆధ్వర్యంలో ఓపెన్ టెన్త్ ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో బాలికల హై స్కూల్ ఆవరణలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేశామని , తెలిపారు. ఈనెల 22 నుండి 28 వరకు ఈ పరీక్షలు 06 రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు టెన్త్ ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించినట్లయితే భవిష్యత్తులో ఉన్నత చదువులకు తోడ్పాటున అందిస్తాయని ప్రతి ఒక్కరూ పరీక్షలకు హాజరై ఉత్తీర్ణత సాధించి



భవిష్యత్తులో ఉన్నత చదువులతో ముందుకు వెళ్ళవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్‌డిఓ పిడి శ్రీనివాసరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్లకు శిక్షణ

- ఐసిడిఎస్ సూపర్వైజర్ శివకుమారి




**తూప్రాన్ సెప్టెంబర్ 15 (జనం సాక్షి):** బిడ్డ పుట్టినప్పటి నుండి ఆరు నెలల వరకు బలవర్ధకమైన ఆహారాన్ని అందించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ శివ కుమారి తెలిపారు .తూప్రాన్ పట్టణ పరిధిలోని తూప్రాన్ మున్సిపల్ ఆఫీసు నందు అంగన్వాడి టీచర్లకు పోషణ్ భి, పడాయి భి కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా పుట్టినప్పటి నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లల అభివృద్ధి మైలురాళ్ల గురించి అంగన్వాడీ టీచర్లు చేయవలసిన కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు శివకుమారి, వసుమతి, మేహత ఐసిడిఎస్ శంకర్ పాల్గొన్నారు. ఇట్టి శిక్షణా కార్యక్రమానికి తూప్రాన్, ఘనపూర్, మనోహరాబాద్ గోమారం సెక్టార్ల అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## కంపెనీ ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి చెక్కు

- అందజేసిన నత్తి మల్లేష్



**తూప్రాన్ సెప్టెంబర్ 15( జనం సాక్షి) :** శ్రీ రామ స్పిన్నింగ్ మిల్లులో జరిగిన ప్రమాదంలో గాయపడిన గానుగు రవికి కంపెనీ యాజమాన్యంతో తూప్రాన్ సీఐ మనోహ రాబాద్ ఎస్ఐ సహకారంతో కాళ్లకల్ గ్రామ పెద్దలు యాజమాన్యంతో మాట్లాడి బాధిత కుటుంబానికి రూ. 8 లక్షలు పరిహారం ఈచ్చే విధముగా ఒప్పించడం జరిగింది. అట్టి చెక్కును ఈరోజు గానుగ రవి కుటుంబానికి 8 లక్షల చెక్కును అందజేసినట్లు బిజెపి నాయకులు నత్తి మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో యువకుడు మృతి



**పాపన్నపేట, సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** విద్యుదాఘాతానికి గురై ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా యూసుఫ్ పేట గ్రామంలో సోమవారం వెలుగు చూసింది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు..గ్రామానికి చెందిన మిన్ పూర్ శేఖర్ (30) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. సోమవారం వ్యవసాయ పనుల్లో భాగంగా పొలం వద్దకు వెళ్లాడు. పొలం పనులు చేస్తుండగా పొలం గట్టుపై ఉన్న కరెంట్ వైర్ తగిలి విద్యుత్ షాక్ కు గురయ్యాడు. అటుగా వెళ్లిన స్థానికులు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించారు. కుటుంబీకులు అతడిని చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. మృతుడి భార్య యశోద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

## మల్కాపూర్‌లో ఉత్తరప్రదేశ్ ప్రతినిధులు

**తూప్రాన్, సెప్టెంబర్ 15 (జనం సాక్షి):** మల్కాపూర్ గ్రామాన్ని సందర్శించిన ఉత్తర ప్రదేశ్



ప్రతినిధులు.. మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలో ఆదర్శ గ్రామమైన మల్కాపూర్ గ్రామాన్ని ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన ప్రతినిధులు సందర్శించారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను చూసి వారు కొనియాడారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు పాల్గొని గ్రామస్తులు తెలిపిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. మల్కాపూర్ ప్రజలు ఏ విధంగా గ్రామ అభివృద్ధికి పాటుపడ్డారో ఏర్పాటు సమావేశంలో వివరిస్తూ ఇందులో ముఖ్యంగా మల్కాపూర్ ప్రారంభం నుండి హరితహారం లో భాగంగా ఏపుగా పెరిగిన చెట్లు, ప్రతి వీధుల్లో సిసి రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణం, ఇంటింటికి మంచినీటి కనెక్షన్, ఇంటింటికి బాత్రూంలో నిర్మాణం, గ్రామానికి అన్ని వసతులతో కూడిన గ్రామ పంచాయతీ భవనం, మహిళా సమైక్య భవనం, స్కూల్ భవనాలు, అంగన్వాడి కేంద్రాలు ఇలా అనేక వాటిని అద్భుత రీతిలో నిర్మించు కున్నామని గ్రామస్తులు తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం మా గ్రామం పై ప్రత్యేక దృష్టి పెట్టడంతో వీటిని సాధించుకోవడం జరిగిందన్నారు. ఇందులో యుపి. ప్రతినిధులు, ఎంపీడీవో సతీష్, ఎంపీఓ, ఏపీవో, సెక్రటరీలు, అధికారులు పాల్గొని విజయవంతం చేశారు.



## సామాజిక తనిఖీపై నేడు మండల ప్రజాదర్బార్

**న్యాల్ కల్, సెప్టెంబర్ 15, (జనం సాక్షి) :** జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఈ నెల16న, మంగళవారం "సామాజిక తనిఖీ – మండల ప్రజా దర్బార్" కార్యక్రమం జరగనుందని ఎంపీడీఓ గూడెం శ్రీనివాస్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. న్యాల్ కల్ లోని మండల పరిషత్ సమావేశం మందిరంలో ఈ నెల16, మంగళవారం ఉదయం 10 గంటలకు కొనసాగి కార్యక్రమానికి జిల్లా అదనపు పథక సంచాలకులు బాలరాజు, ఏవిఓ నాగేశ్వరరావు, జహీరాబాద్ ఏపీడి పూజ, తదితరులు హాజరు కాడినట్లు తెలిపారు. 2024 – 25కు గాను చేపట్టిన ఉపాధి హామీ పనులు, పథకాల అమలు, తదితర అంశాలపై తనిఖీ బృందం నేరుగా వివరణ ఇవ్వన్నట్లు తెలిపారు. మండలంలోని గ్రామాల వారిగా తనిఖీ బృందం ఈ నెల 4 నుండి 15 వరకు గ్రామ సభలు నిర్వహించి సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టారని, అతనికి బృందం గ్రామాల వారిగా.. 'మండల ప్రజా దర్బార్"లో వివరణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీఓ, ఏపీఓ, మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ క్షేత్రస్థాయి అధికారులు, టెక్నికల్ సహాయకులు, తదితరులు విధిగా హాజరవ్వాలన్నారు.

# మార్కెట్ ధరను సవరించకుండా నోటిఫికేషన్.. చట్ట వ్యతిరేకం

**ఝరాసంగం,సెప్టెంబర్15(జనం సాక్షి):** ప్రభుత్వం మా భూములలో ప్రతిపాదించిన నిమ్జ్ ఏర్పాటు ప్రజా ప్రయోజనం కాదని మేము బలంగా నమ్ముతున్నామని ఎల్గోయి భూ బాధిత రైతులు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో డిప్యూటీ తహసిల్దార్ కరుణాకర్ రావుకు 195.13 ఎకరాల భూమి సేకరణకు సంబంధించి రైతుల అభ్యంతర దరఖాస్తును వారు అందించారు. ప్రతిపాదిత పరిశ్రమలు పెట్టడానికి ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నంత భూమి కూడా అవసరం లేదని, అంత వ్యవసాయ భూమిని ఇప్పటికే 12,635.14 ఎకరాల భూ సేకరణకు ప్రతిపాదనలు పెట్టుకుందని పేర్కొన్నారు. మా గ్రామంలోనే ప్రభుత్వం ఈ ప్రాజెక్టు కింద దాదాపు 1800 ఎకరాలకు పైగా భూములు తీసుకున్నారు. గత 8 సంవత్సరాల క్రితం తీసుకున్న భూములలోనే ఇప్పటివరకు ఎలాంటి పనులు చేయలేదు. కావున ఇది ప్రజాప్రయోజనం కాదు చట్ట వ్యతిరేకమన్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు మాలో కొంతమంది భూములు తక్కువ నష్టపరిహారంతో ఇచ్చారు. ఆ భూములలోనే ఏం చేయలేదని, మళ్లీ కొత్తగా భూములు తీసుకోవడం అన్యాయమన్నారు. ఈ భూములే మాకు జీవనాధారమని, వీటిని తీసుకోబోమని గతంలో హామీ ఇచ్చారన్నారు. ఇప్పటికే సేకరించిన భూమికి అదనంగా మాభూమి అవసరమా? అదనంగా సేకరిస్తున్న భూమి ప్రాజెక్టు ప్రతిపాదనలో ఉందా? సదరు ప్రతిపాదిత పరిశ్రమల ద్వారా వెలువడే కాలుష్యం కారణంగా మేము మా గ్రామంలో నివసించలేని పరిస్థితిలు కూడా ఉత్పన్నం కావని మేము నమ్మడం లేదన్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ముఖ్యంగా వృద్ధులు చిన్నపిల్లల ఆరోగ్యం పై తీవ్రప్రభాతం చూసే అవకాశాలు లేక పోలేదన్నారు. మా భూములు అత్యంత సారవంతమైనవని, మేము తరతరాలుగా వ్యవసాయమే వృత్తిగా బ్రతుకుతున్నామని, అలాంటి భూములలో వాణిజ్య,ఉద్యాన పంటలతో పాటు,పప్పు ధాన్యాలు, చిరుధాన్యాలను పండిస్తూ బోర్లు బావుల ద్వారా వ్యవసాయం చేస్తున్నమన్నారు. రకరకాల పంటలు పండిస్తూ మా



కుటుంబాలతో పాటు ఎన్నో వ్యవసాయ కూలీ కుటుంబాలకు కూడా ప్రత్యక్షంగా జీవనోపాధి దొరుకుతుందన్నారు. వ్యవసాయేతర అవసరాలకు పరిశ్రమల కోసం సేకరించడానికి నిర్ణయించి ప్రాథమిక ప్రకటన జారీ చేశారు. సదరు భూములపై ఆసక్తి కలిగిన వారిని చట్టంలో సెక్షన్ 15 కింద ప్రకటన వెలువడిన 60 రోజులు లోపు అభ్యంతరాలు పెట్టుకోమని కోరినారు. సదరు సెక్షన్ కింద అభ్యంతరాలు కేవలం మీరు ప్రతిపాదించిన ప్రయోజనం ప్రజాప్రయోజనమా కాదా? ప్రజా ప్రయోజనానికి మాభూమి, అంత భూమి అవసరమా కాదా? సామాజిక ప్రభావం మదింపు పైన ఏమైనా అభ్యంతరాలు వంటి విషయాలు సమర్పించాలి కానీ అభ్యంతరాలు పెట్టాలంటే మాకు ప్రతిపాదిత ప్రాజెక్టుకు సంబంధించి పూర్తి వివరాలు అందుబాటులో లేవని పేర్కొన్నారు. మా గ్రామంలో పర్యావరణ ప్రభావమదింపులో భాగంగా సామాజిక ప్రభావం అధ్యయనం చేయలేదని, సామాజిక అంశాలను సరిగ్గా విశ్లేషించలేదని తెలిపారు. చేపట్టవలసిన సంప్రదింపులు, సామాజిక,ఆర్థిక స్థితిగతుల అధ్యయనం లేకుండా అన్నిటికన్నా ముఖ్యంగా ప్రభుత్వం జారీ చేసిన ప్రాథమిక ప్రకటన చట్ట ప్రకారం చెల్లదని రైతులు దరఖాస్తులో పేర్కొన్నారు.

# మెరుగైన ఆరోగ్య సేవలకై స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్

**17 నుండి అక్టోబర్ 2 వరకు**

**జిల్లా ఆస్పత్రిలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహణ**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**




**మెదక్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 15 (జనం సాక్షి):** జిల్లాలో 'స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమాన్ని పకడ్బందిగా అమలు చేయాలని అధికారులనుక జిల్లా లెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. మెరుగైన ఆరోగ్య సంరక్షణ సేవల ద్వారా మహిళలు, పిల్లలకు సాధికారత కల్పించే లక్ష్యంతో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగుతుందని.. ఇందులో భాగంగా ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి...వీటి ద్వారా మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీర్చడానికి ప్రత్యేకంగా రూపొందించిన ముఖ్యమైన సేవలను అందించనున్నట్లు పేర్కొన్నారు. స్వస్త్ నారిలో భాగంగా, సశక్త్ పరివార్ అభియాన్ శిబిరాలు జిల్లా అంతటా నిర్వహించడం జరుగుతుందని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రధాన ఆరోగ్య కేంద్రాలలో మహిళలు, పిల్లల నిర్దిష్ట అవసరాలపై దృష్టి సారించి, అన్ని అంగన్‌వాడీలలో పోషణ్ మాహ్ వేడుకలతో పాటు ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ వైర్లు మరమ్మతులు చేస్తుండగా ఇద్దరికీ విద్యుత్ షాక్

**- ఇద్దరికీ తీవ్ర గాయాలు పరిస్థితి విషమం**



**నర్సాపూర్ సెప్టెంబర్ 15 (జనం సాక్షి)** విద్యుత్ వైర్లు మరమ్మతులు చేస్తుండగా ఇద్దరి కార్మికులకు విద్యుత్ షాక్ తగలడంతో తీవ్ర గాయాలైన సంఘటన మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలోని నర్సాపూర్ మెదక్ ప్రధాన రహదారిలోని గల అగ్నిమాపక కేంద్రం వద్ద సోమవారం చోటు చేసుకుంది. ఈ సంఘటన వివరాలు పలువురి కథనం ప్రకారం ఇలా ఉన్నాయి నర్సాపూర్ పట్టణంలో అగ్నిమాపక కేంద్రానికి విద్యుత్ సరఫరా కోసం నూతన విద్యుత్ వైర్లను అమరుస్తున్న క్రమంలో విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు కౌడిపల్లి మండలం కన్నారం గ్రామానికి చెందిన అనిల్ కౌడిపల్లి కి చెందిన సంతోష్ లు హై టెన్షన్ వైర్ల కింద మరమ్మతులు చేస్తున్న క్రమంలో అకస్మాత్తుగా విద్యుత్ షాక్ తగలడంతో అనిల్ అనే కాంట్రాక్ట్ కార్మికుడు విద్యుత్ వైర్లపైనే వేలాడుతూ క్రింద పడిపోయాడు మరో కార్మికుడు సంతోష్ ప్రక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ పై మరమ్మత్తు చేస్తున్న క్రమంలో ఒక్కసారిగా విద్యుత్ షాక్ తగలడంతో ప్రక్కనే ఉన్నా రేకుల షెడ్డు పై పడిపోయాడు ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా అక్కడే ఉన్న కాంట్రాక్టర్ స్వామి తోపాటు పలువురు గమనించి హుటాహుటిన 108 కు సమాచారం ఇవ్వగా వారిద్దరిని అంబులెన్స్‌లో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రథమ చికిత్స నిర్వహించి వారి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు ఈ విషయమై నర్సాపూర్ ఏఈని వివరణ కోరగా పొంతన లేని సమాధానం ఇస్తూ నిర్లక్ష్యంగా మాట్లాడారు.

# గీతంలో ఇంజనీర్స్ డే వేడుకలు

**పటాన్చేరు సెప్టెంబర్15(జనంసాక్షి)** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని కోగన్, గిట్ హబ్ కమ్యూనిటీ, ఇన్నోవేషన్ సెంటర్, కాడ్ ఏఐ విద్యార్థి విభాగాలు సోమవారం ఇంజనీర్స్ డే వేడుకలను సంయుక్తంగా నిర్వహించాయి. అభ్యాసం, ఆవిష్కరణ, వినోదాల మేలు కలయిగా సాగిన ఈ ఉత్సవాలను వర్ధమాన ఇంజనీర్లను ప్రేరేపించేలా నిర్వహించారు. సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు పుష్పగుచ్ఛాలు సమర్పించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ వేడుకలలో భాగంగా, ఆయా క్లబ్ లు ఇంజనీర్స్ ఎక్స్ పోను నిర్వహించి, గీతం హైదరాబాదు ప్రాంగణంలోని విద్యార్థుల నుంచి వినూత్న ప్రాజెక్టులు, సృజనాత్మక ఆలోచనలను విజయవంతంగా ప్రదర్శించారు. అధునాతన సాంకేతికతలను తెలుసుకోవడానికి, విద్యార్థి ఆవిష్కర్తలతో సంభాషించడానికి, వారి చాతుర్యం నుంచి ప్రేరణ పొందేందుకు ఈ ఎక్స్ పో ఒక వేదికను అందించింది. ఈ వేడుకలలో భాగంగా, ఎల్ఎస్ఈజీ లో లీడ్ ఇంజనీర్ ఖాజా మొయినుద్దీన్ మొహమ్మద్ 'క్యాంపస్ నుంచి కార్పొరేట్ వరకు' అనే అంశంపై ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఆయన ప్రసంగంలో, కార్యాలయ సంసిద్ధత, కెరీర్ వృద్ధి, కళాశాల జీవితం నుంచి కార్పొరేట్ ప్రపంచానికి విజయవంతంగా మారడంపై విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు. ఆయన వ్యక్తిగత ప్రయాణం నుంచి కొన్నింటిని వివరిస్తూ, విద్యార్థులను ప్రేరేపించారు. ముఖ్యంగా అనుకూలత, నిరంతర అభ్యాసం, పట్టుదల యొక్క ప్రాముఖ్యతను ఆయన ప్రధానంగా ప్రస్తావించారు. ఈ వేడుకలు ఇంజనీర్ల వారసత్వాన్ని గౌరవించడమే కాకుండా, విద్యార్థులు వినూత్నంగా ఆలోచించడానికి, సహకరించడానికి, భవిష్యత్ వృత్తిపరమైన సవాళ్లకు సిద్ధం కావడానికి ప్రోత్సహించాయి.

# జాతీయ పోషణ అభియాన్ మాసం విజయవంతం చేయాలి

**- స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వాములు కావాలి**

**- అదనపు కలెక్టర్ చంద్రశేఖర్**



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 15( జనం సాక్షి) :** ఈనెల 17 నుండి వచ్చేనెల 16 వరకు జరగనున్న ఎనిమిదవ జాతీయ పోషణ అభియాన్ మాసం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్ అన్నారు. సోమవారం తన ఛాంబర్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులతో పోషణ అభియాన్ కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వం పోషణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో శిశు సంక్షేమ శాఖ అధికారిని లలిత కుమారి, డీఎం అండ్ హెచ్ ఓ నాగ నిర్మల, డిపిఓ సాయిబాబా, జడ్పిసిఓ జానకిరెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ సౌమ్య, జిల్లా ప్రాజెక్ట్ అసిస్టెంట్ నవీన్‌కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి

**- ఏఐటియూసీ డిమాండ్**



**నాగలగిద్ద సెప్టెంబర్ 15 (జనం సాక్షి) :** నాగలగిద్ద మండలంలోని మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు పెంచడంలో అధికారుల నిర్లక్ష్యంపై ఏఐటీయూసీ ఆగ్రహం వ్యక్తం చేసింది ఒకే సంస్థలో వేర్వేరు కంపెనీలు రూ. 12,000 చెల్లిస్తుంటే, ఇక్కడ రూ.9000 మాత్రమే ఇస్తున్నారని కనీస వేతనం రూ. 26,000 ఈఎస్ఐ,పీఎఫ్, ఉద్యోగ భద్రత,ప్రమాద బీమా,సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు అధికారులు స్పందించకపోతే సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఏఐటీయూసీ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రం ఆవరణలో పారిశుద్ధ్య చర్యలు

**"జనం సాక్షి" కథనానికి స్పందన**


అధికారుల నిర్లక్ష్యం పశువుల పాకగా మారిన అంగన్వాడీ కేంద్రం

లోపించిన పారిశుధ్యం.. దుర్వాసనతో చిన్నారుల అవస్థలు


జనంసాక్షి 14 Sep 2025 - Page 6

**న్యాల్ కల్, సెప్టెంబర్ 15, (జనం సాక్షి) :** "అధికారుల నిర్లక్ష్యం.. పశువుల పాకగా మారిన అంగన్వాడి కేంద్రం"..! "లోపించిన పారిశుధ్యం.. దుర్వాసన చిన్నారుల అవస్థలు".. శీర్షికన ఈ నెల14న ఆదివారం ప్రచురించిన.."జనం సాక్షి" కథనానికి పంచాయతీ రాజ్ అధికారులు స్పందించారు. సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) గూడెం శ్రీనివాస్, గ్రామ పంచాయతీ అధికారి ధనరాజ్, స్థానిక సహకార సంఘం చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామిలు అంగన్వాడి కేంద్రం, ఆవరణను నేరుగ పరిశీలించారు. తక్షణమే గ్రామ పంచాయతీ కార్మికులతో ఆవరణలో పేరుకు పోయిన చెత్త, చెదారాన్ని తొలగించి మెరుగుపరిచారు. గ్రామ కంఠం, అంగన్వాడీ కేంద్రం, సమీపానగల దేవాలయం, దర్గా ఆవరణలో పశువులను నిలువచేసి పారిశుధ్యం లోపించడం, దుర్వాసన



వెదజల్లే విధంగా పశువుల పాకగా మారిస్తే ఆట్టి వ్యక్తులపై పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం చర్యలు తప్పవని ఎంపీడీఓ హెచ్చరించారు. గతంలో పలుమార్లు హెచ్చరించిన.. ఆవరణ చుట్టు తిరిగి పశువులను నిలిపి, దేవాలయం, అంగన్వాడి కేంద్రం ఆవరణాన్ని పశువుల పక్కగా మార్చుతున్నారని, ఇకనుండి పునరావృతం అవుతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# సంగమేశ్వరుడికి సకృత రుద్రాభిషేకం



**శివ్వంపేట సెప్టెంబర్ 15 జనంసాక్షి :** శివ్వంపేట మండల పరిధిలోని పెద్దగొట్టిముక్ల గ్రామ శివారులోని ఉమా సంగమేశ్వర స్వామి దేవాలయానికి సోమవారం జంట నగరాల తోపాటు ఉమ్మడి జిల్లా పరిధి మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆలయంలో ఉమా సమేత సంగమేశ్వరుడని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు చండిక ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో మొదటగా గణపతి పూజ జరిపిన తర్వాత మహాదేవుడికి సకృత రుద్రాభిషేకం వేద మంత్రోర్చరనాల మధ్యన వైభవంగా జరిపారు. అనంతరం వేద పండితులు పసుపు, కుంకుమ గంధం, భస్మం, పంచామృతాలు, పుష్పాలతో అభిషేకాలు జరిపి, అర్ధనారీశ్వర స్వరూపాన్ని అద్భుతం ఆవిష్కృతం చేశారు, ఆ తదుపరి మంగళహారతి, మంత్ర పుష్పం లను పాటించారు, చివరగా అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ గవించారు. ఈ కార్యక్రమం ఆలయ నిర్వాహకులు గోలీపల్లి కవిత హన్మంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సులోచన ధర్మారెడ్డి, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

## ఉపాధి హామీ అమలుపై న్యాల్ కల్‌లో సామాజిక తనిఖీ



**న్యాల్ కల్, సెప్టెంబర్ 15, (జనం సాక్షి) :** 2024 - 25 జాతీయ ఉపాధి హామీ పథకం అమలు పై సామాజిక తనిఖీ బృందం గ్రామ సభను ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యక్రమాన్ని కొనసాగించారు. కార్యక్రమానికి ఎంపీడీఓ గూడెం శ్రీనివాస్, డిఆర్పి నర్సింలు, సహకార సంఘం చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామి, ఏపీఓ రంగారావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి ధనరాజ్, సాంకేతిక సహాయకులు నరసింహారెడ్డి, క్షేత్రస్థాయి అధికారి, పలువురు ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు గ్రామ సభకు హాజరయ్యారు. గ్రామంలో చేపట్టిన ఉపాధి హామీ పనులు, వన సంరక్షణ, ఉద్యానవనం, తదితర అంశాలపై తనిఖీ బృందం సభలో వివరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు సత్యనారాయణ, సతీష్ కుమార్, నరసింహారెడ్డి, శ్రీనివాస్, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రంగనాయక స్వామి దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాలు

**శ్రీరంగాపూర్ ఆగస్టు 15 జనం సాక్షి**



జై శ్రీమన్నారాయణ మన శ్రీరంగాపురం రంగనాయక స్వామి వారి దేవస్థానం నందు 22-9-2025 నుంచి 2-10-2025 వరకు జరుగు దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 10 రోజులపాటు శ్రీ మహాలక్ష్మీ అమ్మవారికి పది అలంకారములతో సహస్రనామార్చనలు జరుగును. అందులో భాగంగా ఈ క్రింది విధంగా పూజాధికాలు జరుగును. 22-9-25న సోమవారం ఆదిలక్ష్మి, 23-9-25న మంగళవారంవిజయలక్ష్మి, 24-9-25 బుధవారం సంతాన లక్ష్మీ, 25-9-25 గురువారం గజలక్ష్మి26-9-25శుక్రవారం ధనలక్ష్మి, 27-9-25 శనివారం ధాన్యలక్ష్మి, 28-9-25 ఆదివారం ధైర్యలక్ష్మి, 29-9-25 సోమవారం విద్యాలక్ష్మి, 30-9-25 మంగళవారం మోక్షలక్ష్మి,, 1-10-25బుధవారం మహాలక్ష్మి, 2-10 - 25గురువారం శమీ పూజ పార్వేట ఉత్సవం అశ్వ వాహనం మీద గ్రామోత్సవం జరుగును. ఈ కార్యక్రమములు అన్ని సాయంత్రము 6 గంటల నుండి 7 గంటల 30 నిమిషాల మధ్యలో జరుగును.

## కోమటికుంట దేవాలయం భూమిపై హైకోర్టు టేటస్ కో

**లింగాల సెప్టెంబర్ 15 (జనం సాక్షి) :** నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండల పరిధిలో కోమటికుంట గ్రామంలో గత కొన్ని సంవత్సరాల నుండి కోమటికుంట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ భూమి సర్వేనెంబర్ 165 లో ఉన్న 12.35 భూమి అక్రమ దారులు సాగు చేస్తున్నారు. గ్రామస్తులు వారిని భూమిలోకి పోవద్దని చెప్పగా గతంలో కోర్టు నుండి స్టే తెచ్చుకున్నారు. గ్రామస్తులు వారు తెచ్చుకున్న స్టే సవాల్ చేస్తూ కోర్టులో పిటిషన్ వేయగా హైకోర్టు పరిశీలించి నాగర్ కర్నూల్ ఆర్డిఓ ఓఆర్‌సి ఇచ్చే వరకు ఎవ్వరు కోమటికుంట గ్రామ ఆంజనేయ స్వామి పేరు మీద ఉన్న 12.35 భూమిలోకి ఎవరు పోవద్దని హైకోర్టు స్టేటస్ కో ఇచ్చింది. ఈ సందర్భంగా గ్రామస్తులు అందరూ శ్రీ అంజనేయ స్వామి గుడి సమీపానికి చేరుకొని బాణాసంచాలు కాల్చి సంబరాలు చేసుకున్నారు.

# పెన్షన్ పెంపు పై తాసిల్దార్ కార్యాలయాల ముట్టడి



**చిన్నశంకరంపేట సెప్టెంబర్15( జనం సాక్షి)**
రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం చిన్న శంకరంపేట మండల వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయాన్ని సోమవారం దివ్యాంగులు, వృద్యాప, వితంతు,బీడీ, చేనేత కార్మికులు ముట్టడించారు. రెండు గంటలపాటు కార్యాలయంవద్ద ధర్నా చేశారు. ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు, వికలాంగుల అనుబంధ సంఘాలు, పెద్ద ఎత్తున చేరుకొన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు మురళి మాదిగ మాట్లాడుతూ, వికలాంగుల పెన్షన్ ను రూ. 6000 పెంచాలని, వృద్ధులు వితంతులు ఉంటది మహిళలు చేనేత గీత బీడీ కార్మికులతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లను రూ. 4 వేలకు పెంచాలని, కండరాల క్షణిత కలిగిన వారికి రూ. 15000 ఇవ్వాలని, అలాగే కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు బాచుపల్లి పాండు, భూమయ్య, చిప్ప కృష్ణ, మండల అధ్యక్షుడు రెడ్డి గోపాల్, రాజు, తోపాటు నాయకులు పాల్గొన్నారు. అనంతరం తాసిల్దార్ కు వినతిపత్రం అందించారు.

**పెన్షన్‌ల పెంపు హామీని వెంటనే నెరవేర్చాలి**



**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 15 :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ లు పెంచి అమలు చేయాలని విహెచ్పిఎస్, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్థానిక చేర్యాల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అనంతరం ఎమ్మార్వో దిలీప్ నాయక్‌కు మెమోరండం ఇచ్చారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మల్లిగారి యాదయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట నాయకులు విజయ్ కుమార్ మదిగ మాట్లాడుతూ.. పెన్షన్‌లు తక్షణమే అమలు చేయకపోతే పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసనలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సనవాల ప్రసాద్ మదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గడిపే బాల్ నర్సయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాదాసు యాదయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, కోకొండ రవీందర్ మదిగ, చేర్యాల మండల అధికార ప్రతినిధి బంగారిగల్ల కిరణ్, ఎమ్మార్పీఎస్, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

**వృద్ధులకు పెన్షన్ పెంచాలి**



**చిలప్ చేడ్,15సెప్టెంబర్ జనంసాక్షి :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం వృద్ధులకు వికలాంగులకు వెంటనే పెన్షన్లను పెంచాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసిల్దార్‌కు వినతి పత్రం సమర్పించిన ఎమ్మార్పీఎస్ మండల నాయకులు దుర్గదాస్ ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ నాయకులు దుర్గదాస్, జగన్, లక్ష్మణ్, స్వామి, పాల్గొన్నారు.

**విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముట్టడి**



**వీపనగండ్ల,సెప్టెంబర్ 15( జనం సాక్షి) :** వీపనగండ్ల మండల కేంద్రంలో విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాల యాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మీసాల నాగ రాజు, మీసాల సహదేవుడు మాట్లాడుతూ వికలాంగులకు చేయూత పింఛన్దారులకు వెంటనే పింఛన్ పెంచాలని డిమాండ్ చేశారు. ఎంఆర్పిఎస్ గ్రామ అధ్యక్షులు ములకలపల్లి నాగరాజు,బండారి విష్ణు,పాము నాగులు,పోతుల విజయశ్రీ పాల్గొన్నారు.

**పింఛన్లు పెంచాలి తాసిల్దార్‌కు వినతి**




**శివ్వంపేట సెప్టెంబర్ 15 జనంసాక్షి:** విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన శివంపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసిల్దార్ కమలాద్రికీ వినతి పత్రం అందజేశారు. వీహెచ్పీఎస్ అధ్యక్షుడు స్వామి గౌడ్, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు కుమార్, అధికార ప్రతినిధి అబ్బిగారి నర్సింలు, ఉన్నారు.

**ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే ప్రభుత్వం నెరవేర్చాలి**
**- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గడిపే రవి మాదిగ**




**చేర్యాల (జనంసాక్షి) :** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వికలాంగుల పెన్షన్లను వెంటనే పెంపు చేయాలని ఎమ్మార్పీఎస్ మద్దూర్ మండల అధ్యక్షులు గడిపె రవి ఆధ్వర్యంలో ఎమ్మార్వోకి వినతి పత్రం ఇచ్చారు.

# కుటుంబం మొత్తం ఆత్మహత్య యత్నం

**- దేవరకద్ర తహసీల్దార్,ఆర్ఐ లే కారణం అంటు ఆందోళన - మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో షాకింగ్ ఘటన**



**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 15 (జనం సాక్షి)** :మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం బస్టాండ్ సమీపంలో షాకింగ్ ఘటన పాలమూరు ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపాటు కు గురి చేసింది. దేవరకద్ర మండలంలోని బస్వయపల్లి గ్రామానికి చెందిన శంకర్ దేవరకద్ర మండల తహసీల్దార్, ఆర్ఐల చేష్టలకు విసుగు చేంది కుటుంబంతో సహా ఆత్మహత్యాయత్నానికి



ప్రయత్నించాడు. తన తాతలకు సంభంధించిన ఆస్తిని తమ పేర్ల పైకి విరాసత్ చేసుకునేందుకు గత ఐదు సంవత్సరాలుగా ప్రభుత్వ కార్యలయాల చుట్టు తిరుగుతున్నాడు. చివరకి ఈ ఏడాది మార్చి లో భూమికి సంభందించిన ఓఆర్సి హక్కులు శంకర్ కే వచ్చాయి. అయితే దీనికి అన్ లైన్ లో ఏక్కించేందుకు దేవరకద్ర తహసీల్దార్ కార్యాలయం చుట్టు కాళ్లు అరిగేల తిరిగేతే ఇప్పుడు భూమే లేదంటు కార్యాలయం నుంచి సిబ్బంది వెల్లగోట్టారు. దింతో ఆవేదన గురైన శంకర్ తన భార్య ముగ్గురు ఆడ పిల్లలతో కలిసి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో అత్మహత్య యత్నానికి ప్రయత్నించాడు. తన భార్య,ముగ్గరు పిల్లలను తన ఆటోలో ఉంచి తనతో పాటు వారిపై ఆటోపై కూడ పేట్రోల్ పోసి నిప్పంటించుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో చట్టు ప్రక్కల వారు తేరుకుని వారిని కాపాడారు. అప్పటకే ఆటోకు నిప్పు అంటుకోవడంతో పూర్తిగా ఆటో దగ్దం అయింది... ఈ షాకింగ్ మహబూబ్ నగర్ జిల్లా ప్రజలని ఒక్క సారిగా ఉలిక్కి పాటుకు గురి చేసింది.

